PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

303844

ప్రతి శుక్రవారం ఆంధ్రసచిత్ర వారపత్రిక
తప్పక చదవండి
కొత్త సీరియల్స్‌తో. వ్యంగ్య చిత్రాలతో. తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO



ఉదయం *** విజయవాడ శనివారం 9-12 1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 243, 8 పుటలు వెల 1½ పైసలు ఎక్‌సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

రాజీనామా చేయడం తగదని ఆంధ్ర మంత్రులకు ప్రధాని సలహా

తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్‌ల రద్దు విషయమై పరిశీలనకు హామీ

"ముల్కీగొడవలో ఆంధ్ర నాయకుల జాయకత్వం లోపించిందట!"
"అదీ మన మంచికేగా!"

ఆంధ్రపత్రిక ప్రతినిధి
న్యూఢిల్లీ, డిసెంబరు 8:

మంత్రి పదవులకు రాజీనామా చేయడం ద్వారా రాష్ట్రంలో మరో సంక్షోభాన్ని సృష్టించవద్దని నేడు తమను కలుసుకొన్న ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రభృతి ఆంధ్ర మంత్రులకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సలహా ఇచ్చారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మరో నలుగురు మంత్రులు నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ముల్కీ సమస్య పై ఆంధ్రప్రాంతంలో నెలకొన్న తీవ్ర పరిస్థితి గురించి వివరించారు.

ఉపముఖ్యమంత్రి, మరి 8 మంది మంత్రులు నిన్న రాత్రి తమ రాజీనామాలను కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాల్‌శర్మకు సమర్పించారు.

ప్రధానమంత్రి ఆంధ్రలో పరిస్థితిపై మంత్రులు చెప్పిన విషయాన్ని ప్రశాంతంగా విన్నారు. అయితే శ్రీ నరసింహారావు మంత్రివర్గం నుంచి రాజీనామా చేయాలన్న నిర్ణయం మార్చుకోమ నిమంత్రులకు ప్రధాని గట్టిగా నచ్చచెప్పలేదనితెలుస్తోంది. తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెటురద్దును కోరుతూ ఆంధ్రమంత్రులు తొమ్మిదిమంది రాజీనామా చేయడం వల్ల తెలంగాణామంత్రులు కూడా ఆ విధంగా రాజీనామాలు చేసేందుకు దారి తీయవచ్చునన్న అభిప్రాయాన్నిమాత్రం ఆమెవ్యక్తం చేశారు. సంక్షోభాన్ని తీవ్రంచేయ వద్దని ఆమె మంత్రులకు సలహా ఇచ్చారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దు చేయాలన్న కోర్కెను కేంద్రం ఆమోదిస్తే తెలంగాణా ప్రాంతంలో ఆందోళన జరుగ వచ్చునని మంత్రులకు ప్రధాని చెప్పినట్టు తెలుస్తోంది. అయితే తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దు సమస్యను కేంద్రం పరిశీలించగలదని పార్లమెంటులో ఆమె తగు సమయంలో ప్రకటన చేయవచ్చు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో పాటు వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం,న్యాయ శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి, హోంమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, అటవీశాఖా మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు నేడు ప్రధాని కోర్కెపై ఆమెను కలుసుకున్నారు. ఆంధ్రలో పరిస్థితి చాలా విషమంగా వున్నదని, మంత్రులుగా తాము ప్రజలను ఎదుర్కొన గలిగే పరిస్థితిలో లేమని వారు ప్రధానికి చెప్పారు. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజారిటీతో బలపరచారని, ఇప్పుడు ఆంధ్రప్రజలలో పార్టీ ప్రతిష్ఠ బాగా తగ్గిపోయిందని కూడా వారు చెప్పారు. తాము రాజీనామా చేయకుండా, ప్రజల మధ్యకు వెడితే, పరిస్థితిని ప్రతిపక్షాలు తమకు అనుగుగా తీసుకొన వచ్చునని కూడా వారు చెప్పారు. ఆంధ్రప్రాంతంలో ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలో విద్యార్థులతోపాటు ప్రభుత్వోద్యోగులు,డాక్టర్లు లాయర్లు పెక్కుమంది వృద్ధస్వాతంత్ర్య యోధులు కూడా చేరారని వారు తెలిపారు.

వారి కోర్కెల విషయమై తన సహచరులతో సంప్రదించ గలనని ఆంధ్రమంత్రులకు ప్రధాని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్నరాత్రి ఇక్కడకు వచ్చారు.

ఆంధ్రప్రాంతంలో తాజా పరిస్థితిని గురించి పరిశీలించేందుకు విజయవాడలో గాని, ఆంధ్రప్రాంతంలోని మరొక పట్టణంలోగాని ఆంధ్రప్రాంతపు శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు సమావేశం ఏర్పాటు చేయాలని ఆంధ్రమంత్రులు ఆలోచిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ బసిరెడ్డి, శ్రీ కాకాని వెంకటరత్నం నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళ్ళారు.

—:o:—

మా రాజీనామాలు ఆమోదించాలనే కోరుతున్నాం

మంత్రి శ్రీ బసిరెడ్డి వివరణ

ఆంధ్రపత్రికా ప్రతినిధి
హైదరాబాద్, డిశంబరు 8: సుశిక్షితులైన కాంగ్రెసువాదులుగా తాము ప్రధాన మంత్రి పరిష్కారాన్ని ఒప్పుకున్నవని, అయితే ప్రజలకు అది అంగీకారం కానందువల్ల తమ మంత్రి పదవులకు రాజీనామా ఇస్తూ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలు కాంగ్రెసు అధ్యక్షులకు అందజేశామని మంత్రి శ్రీ పి. బసిరెడ్డి హైదరాబాద్‌లోని తమ బసలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

తమ రాజీనామాలను ఆమోదించాలనే దృష్టితోనే పంపించామ్గానీ తప్పించుకోవాలనే దృష్టితో కాదని, ముఖ్యమంత్రిని కూడా ఢిల్లీనుంచి వచ్చే ముందు తాము కలుసుకున్నామని శ్రీ బసిరెడ్డి చెప్పారు. మంత్రులుగా తాము ఆంధ్ర దేశంలోకి వెళ్లజాలమని ప్రజాభిప్రాయాన్ని గమనించి ప్రవర్తించే కాంగ్రెసువాదులుగా ప్రజల మధ్యకు వెళతామని ఆయన అన్నారు.

ప్రజలు ఎటు పొమ్మంటే అటు పోతారా లేక ప్రజలకు మీరు నాయకులుగా వారిని

(మిగతా 8 వ కాలంలో)

2, 3 రోజులలోనే ప్రధానమంత్రి నిర్ణయం

ఢిల్లీనుంచి రాగానే ఉపముఖ్యమంత్రి వెల్లడి

ఆంధ్రపత్రికా ప్రతినిధే
హైదరాబాదు, డిశంబరు 8:

మంత్రి పదవుల నుంచి తాము తప్పుకొనుటకు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం అనుమతి ఇవ్వవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షులకు తాము వ్రాసిన లేఖలపై ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ సహచరులను సంప్రదించి, నిర్ణయిస్తామని చెప్పారని, అది రెండు మూడు రోజులలోనే తమకు తెలియ గలదని ఆశిస్తున్నామని ఇవాళ ఢిల్లీ నుంచి తిరిగి వచ్చాక బేగంపేట లోని తమ నివాసంలో ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

ప్రధాన మంత్రిని ఇవాళ ఐదు నిమిషాల పాటు తాము కలుసుకుని, ప్రధాని పంచసూత్ర పరిష్కారము ఆంధ్ర ప్రాంత ప్రజలకు ఆమోదం కాదని తెలియ జేశామన్నారు. తాము తొమ్మిదుగురుమ మంత్రి పదవులకు రాజీనామాలిస్తూ ముఖ్యమంత్రికి వ్రాసిన

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్ర మంత్రుల రాజీనామాలు కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పణ

ముఖ్యమంత్రికి పంపించవలసిందిగా అభ్యర్థన: మంత్రులుగా ఇంకేమాత్రం వ్యవహరించబోమని స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)
న్యూఢిల్లీ, డిసెంబరు 8: ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సహా 9 మంది ఆంధ్రమంత్రులు గతరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత తమ రాజీనామా పత్రాలను కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మకు ఇక్కడ సమర్పించారు. దీనితో ఆంధ్ర ప్రాంతంలో గత 9 వారాలుగా సాగుతున్న ముల్కీ వ్యతిరేక ఆందోళనలో ఆశ్చర్యకర మయిన పరిణామం సంభవించినట్లయింది.

తమ రాజీనామాలను ఆమోదించే విషయంలో ముఖ్యమంత్రి తీసుకొనే వ్యవధితో నిమిత్తం లేకుండా తాము ఇంకేమాత్రం మంత్రులుగా వ్యవహరించబోమని ఈ 9 మంది స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు ఈ 9 మంది మంత్రులు వ్యక్తిగతంగా రాజీనామా లేఖలను పంపారు. ఈ లేఖలను ముఖ్యమంత్రికి పంపించవలసిందిగా వారు కాంగ్రెస్ అధ్యక్షుని కోరారు.

డాక్టర్ శర్మతో వారు గంటసేపు చర్చలు జరిపారు. రాజీనామాలను ఉపసంహరించుకొని రాష్ట్ర మంత్రివర్గంలో సంక్షోభావకాశాలను నివారించవలసిందిగా ఈ మంత్రులకు నచ్చజెప్పడానికి డాక్టర్ శర్మ ప్రయత్నించి విఫలురయినారు.

తెలంగాణాకు అన్ని విధాలయిన ప్రాంతీయ రక్షణలు రద్దు కావాలని కోరుతూ కనీ వినీ ఎరుగని విధంగా ఆందోళన చేస్తున్న తమ ప్రజల మధ్యకు తాము పోవడం చాలా కష్టంగా తయారయినదని ఈ మంత్రులు డాక్టర్ శర్మకు నిర్మొగమాటంగా చెప్పారు.

రాజీనామాలు సమర్పించిన తొమ్మిది మంది మంత్రుల పేర్లివి: ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, న్యాయశాఖామంత్రి శ్రీ బసిరెడ్డి, హోంమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, సహకార శాఖా మంత్రి శ్రీ బి. సుబ్బారావు,దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి, మూర్తి రాజు, అటవీ శాఖామంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు, సివిల్ సప్లయి శాఖా మంత్రి శ్రీచల్లా సుబ్బారాయుడు, మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ డి. మునిస్వామి.

ముల్కీ నిబంధనలను వెనుకటితేదీనుంచి అమలు జరిపే సమస్య గురించి, లేదా అమలుకు గడువును గురించి ప్రధాన మంత్రి తన పంచసూత్ర పథకంలో ప్రస్తావించ లేదని, తెలంగాణా ప్రాంతీయ సంఘానికి గడువు గురించి లేదా ఆంధ్ర ప్రాంతానికి ప్రాంతీయ సంఘం ఏర్పాటును గురించి కూడా ఆ పథకంలో ఏమీ లేదని శమంత్రులు కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియజేశారు.

ఈ విషయాలపై ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును తాము వివరణలు అడిగామని, ఆంధ్రకు ప్రాంతీయ సంఘం ఏర్పాటు ప్రతిపాదనను ప్రధాని అంగీకరించినట్లు శ్రీ రావు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తో ఫోనులో మాట్లాడిన అనంతరం తమకు తెలియ జేశారని వారు అన్నారు.

పంచసూత్ర పథకంలో నిర్దేశించబడిన గడువులు ఖచ్చితమయినవని, ముల్కీ నిబంధనలను వెనుకటినుంచి అమలు జరిపే ప్రశ్నే లేదని శ్రీసంత్ ఒప్పుకొన్నట్లు కూడా చెప్పబడిందన్నారు. పై విషయాల గురించి ప్రధాని పార్లమెంటులో ఒక ప్రకటన చేయనున్నారని కూడా తమకు ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని వారు అన్నారు.

"కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగినప్పుడు పై అంశాలపై వివరణలు పొందడానికి ఉపముఖ్యమంత్రి ప్రయత్నించారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రి పై విధంగానే సమాధానమిచ్చారు. అయితే మంత్రివర్గ సమావేశంలోను, శాసన సభా పక్షంలోను అడగబడిన వివరణల గురించి ముఖ్యమంత్రి పత్రికలవారికి తెలియబేయలేదు. ఈ అంశాలను గురించి ప్రధాన మంత్రి ఇంతవరకు పార్లమెంటులో ఒక ప్రకటన చేయలేదు. ఆంధ్ర ప్రాంత ప్రజల మనస్సులలో వున్న ఆపోహలను తొలగించడానికి ముఖ్యమంత్రి కూడా ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దరిమిలా ఆంధ్ర ప్రాంతం ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. ప్రధాన మంత్రి ప్రకటించిన పంచసూత్ర పథకం గురించి ఆంధ్రప్రజలకు వివరించడం, నచ్చచెప్పడం తమకు కష్టసాధ్యమని మంత్రులు కాంగ్రెస్ అధ్యక్షునికిస్పష్టంచేశారు.ఆంధ్రప్రాంతంలో అధిక సంఖ్యాక ప్రజలు వెలిబుచ్చుతున్న అభిప్రాయాల దృష్ట్యా తాము తమ పదవులనుంచి తప్పుకోవలసిన అవసరం ఏర్పడిందని వారు చెప్పారు. అందుచేత మంత్రివర్గంలోని మా సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వడానికి మీ అనుమతి కోరుతున్నాము" అని వారు విన్నవించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ వేళ ఆంధ్ర మంత్రులతో సమావేశం జరిపి కేంద్రం నిర్ణయానికి సంబంధించిన అన్ని అంశాలను గురించి చర్చించగలరని కొంటున్నారు. నిన్నటి ఇక్కడకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ప్రధానిని కలుసుకొంటారు. మంత్రుల రాజీనామాలను ముఖ్యమంత్రి వెంటనే ఆమోదించకపోవచ్చు. అయితే తమ రాజీనామాలను ఆమోదించడానికి ముఖ్యమంత్రి తీసుకొనే వ్యవధితో నిమిత్తం లేకుండా ఇంకేమాత్రం తాము మంత్రులుగా వ్యవహరించబోమని ఆంధ్ర మంత్రులు స్పష్టం చేస్తున్నారు.



రాజీనామా లేఖలో ఆంధ్ర మంత్రుల స్పష్టీకరణ

ప్రధానిపథకం పై వివరణలులేకపోతే పదవిలో వుండడం సాధ్యపడదు

ఆంధ్రపత్రికా ప్రతినిధి
హైదరాబాద్, డిశంబరు 8: ఆంధ్ర ప్రాంతంలో అధిక సంఖ్యాక ప్రజల అభిప్రాయాన్ని పురస్కరించుకొని మేము మా పదవులను త్యజించడం అవసరమైంది. అందుచేత మంత్రివర్గంలోని మా సభ్యత్వాలకు రాజీనామా చేయడానికి మీ అనుమతి కోరుతున్నాము. రాజీనామా లేఖలను ఈ లేఖతో పాటు జతపర్చి వున్నాము"అని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సహా తొమ్మిది మంది మంత్రులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్ శర్మకు సమర్పించిన సుదీర్ఘమైన లేఖలో తెలియ జేశారు.

ఈ మంత్రులు సర్వశ్రీ బి. వి. సుబ్బారెడ్డి, కాకాని వెంకటరత్నం, పి. బసిరెడ్డి సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు, రాజాసాగి సూర్యనారాయణరాజు, చల్లా సుబ్బారాయుడు, నాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు బత్తిన సుబ్బారావు, డి. మునిస్వామి.

ఆంధ్రమంత్రుల లేఖ పూర్తి పాఠం:

"ఈ క్రింద సంతకాలు చేసిన ఆంధ్ర ప్రదేశ్ మంత్రి మండలి సభ్యులమైన మేము ఈ క్రింద పేర్కొన్న వాస్తవ విషయాలను మీరు పరిశీలించి, అవసరమైన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

"ముల్కీ నిబంధనల సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకటించబడినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పన్నమైన పరిస్థితిపై మనకు గల తీవ్రమైన ఆందోళన గురించి మీకు విశదీకరించవలసిన అవసరం అంతగా లేదు.

ముల్కీ సమస్యపై ఆంధ్రప్రాంతంలో ఆందోళన ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరింది. ఈ ఆందోళనోద్యమంలో ఎన్. జి. వో.లు, విద్యార్థులే గాక సమాజంలోని మేధావంతులైన వర్గాల వారు కూడా పాల్గొంటున్నారు. న్యాయవాదులు, వైద్యులు, వ్యాపారులు కూడా మున్నెన్నడూ లేనంత అపూర్వమైన పాత్రను ఈ ఉద్యమంలో వహిస్తున్నారు. పైగా ఈ ఆందోళన గ్రామాలకు కూడా వ్యాపించింది.

ముఖ్యమంత్రి ఆప్యోనంపై మాలో కొందరు ఢిల్లీ వచ్చి ముల్కీ నిబంధనల సమస్యపై నాయకులందరికీ మా వైఖరిని విశదీకరించారు.

మా ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 1974 దాటి ముల్కీ నిబంధనలను కొనసాగరాదని స్పష్టం చేశారు. పైగా వీటిని లోగడ తేదీ నుంచి అమలు పరచరాదని, సర్వీసుల ప్రాంతీయీకరణ అనేది వుండరాదని, ముల్కీ నిబంధనలతో పాటు తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని, ప్రత్యేక బడ్జెట్‌ను 1974 తో రద్దు చేయాలని, ఒక వేళ 1974 తర్వాత కూడా తెలంగాణా ప్రాంతీయ సంఘం కొనసాగడానికి అనువు లించేట్లయితే ఆంధ్రకు కూడా ప్రాంతీయ సంఘాన్ని తక్షణ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రజలందరికీ సమాన హక్కులు వుండాలని మా ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

ముల్కీ నిబంధనల సమస్యతో ప్రాంతీయ సంఘాన్ని ముడిపెట్టరాదని శ్రీ వై. బి. చవాన్ చెప్పినప్పటికీ, ముల్కీ నిబంధనల సమస్యతో పాటు ప్రాంతీయసంఘం సమస్యను కూడా పరిష్కరించక పోతే ఆంధ్ర ప్రాంత ప్రజలు ఎంత మాత్రం కూడా సంతృప్తి చెందరని మా ఉపముఖ్యమంత్రి గట్టిగా చెప్పారు.

ఆంధ్రప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులు మా వైఖరిని ఆమోదించడమేగాక తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని, ప్రత్యేక బడ్జెటును 1974 నాటికి రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా కోరుతున్నారు.

'వేర్పాటు' కాంగ్రెసు వాదుల మహాసభ

విజయవాడ, డిసెంబరు 8: పదవతేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ 'రంగా' నగరంలోనివాహిని కార్యాలయం, శ్రీ ఎన్. జి. రంగా నివాసగృహం అయిన భవనంలోకాంగ్రెసు పార్టీలో వున్న ప్రత్యేకాంధ్ర వాదులంతా సమావేశమవుతున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య ఈసమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేకాంధ్ర కాంగ్రెసువాదులు నాడు ఇక్కడసమావేశమై ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకై కేంద్ర కార్యావరణ సమితి సాగించే పోరాటంలో పాల్గొనే తీరు తెన్నులపై చర్చించుతారు. ఇటీవల ఈదే వాహిని కార్యాలయ భవనంలో శ్రీ రంగా సమక్షంలోనే గ్రామీణ పరిషత్ కార్యవర్గ సమావేశం 'ప్రత్యేకాంధ్ర' నినాదాన్ని సమర్థిస్తూ తీర్మానంచేసి వున్నది.

—:o:—

విజయవాడ డివిజన్‌లో 8 ప్యాసెంజర్‌లు రద్దు

విజయవాడ, డిసెంబరు 8: నేటిరాత్రి విజయవాడ డివిజన్‌లో ముందు జాగ్రత్త కోసం మొత్తం 8 ప్యాసెంజర్ రైలుబండ్లను దక్షిణ మధ్యరైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాస్ నే డిక్కడ పేర్కొన్నారు.

అయితే 38 మద్రాసు హావురా జనతా రేపట్టించి నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. నెం. 71 మద్రాసు విజయవాడ 72 విజయవాడ—మద్రాసులు సహా తుని నరసాపురం, వాల్తేరు విజయవాడల ప్యాసింజరు రైలుబండ్లను రద్దు చేశారు.

గుంటూరు, డిసెంబరు 8: గుంటూరు రైల్వే అధికారులు నేటినుంచి ఉదయం 8—30 గంటలకు గుంటూరు—భీమవరం రైలు, సాయంత్రం 6—30 గంటలకు గుంటూరు—మచిలీపట్టణం రైలు పునరుద్ధరించినట్లు ప్రకటించారు. ఉదయం 3—30 గంటలకు రాత్రి 10—15 గంటలకు విజయవాడ వైపు రైళ్లు రద్దయినారు. (స్వ.వి.)

మంత్రులరాజీనామాలు ఆమోదించే సూచన

ఆంధ్రపత్రికా ప్రతినిధి
హైదరాబాద్, డిశంబరు 8: ఉపముఖ్యమంత్రిసహా తొమ్మిందుగురు ఆంధ్ర మంత్రులు తమ పదవులకు ఇచ్చిన రాజీనామావల్ల ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గానికి క్లిష్టమైన ప్రతిష్టంభన ఏర్పడింది. రేపు జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో వారు రాజీనామా యివ్వడానికి అనుమతి లభిస్తోందనీ, ఎల్లుండి ముఖ్యమంత్రి శ్రీ పీ. వి. నరసింహారావు రావడంతోనే తమ రాజీనామాలు ఆమోదించ వలసిందిగా గవర్నర్‌కు ఆయన సిఫార్సు చేస్తారని రాజీనామా ఇచ్చిన మంత్రులు ఆశిస్తున్నారు.

ఈ తొమ్మిందుగురు మంత్రుల రాజీనామాలతో, రాజీనామా ఇవ్వని మిగతా ఆరుగురు ఆంధ్ర మంత్రులు రాజీనామా యివ్వాలని ఆంధ్రప్రాంతంనుంచి పెద్దఒత్తిడి రానున్నదని రాజీనామాఇవ్వని వారు భయపడుతున్నారని తెలుస్తోంది. ఆర్థికమంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారి బేగంపేట నివాసంలో రాజీనామా ఇవ్వని మిగతా ఆంధ్ర మంత్రులు ఇవ్వాళ సాయంత్రం సమావేశమై, భవిష్యత్తు కార్యక్రమాన్ని గూర్చి ఇష్టాగోష్ఠిగా సమావేశం జరుపుతున్నారు.

(4 వ కాలం తరువాయి)

ఒక దారికి తెస్తారా? అని అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా తాము చిత్తశుద్ధి కలిగినవారమని, సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉండడమే తమ లక్ష్యమని అయితే ప్రజలు కోరుతున్నట్లు ముల్కీ నిబంధనలు రద్దు, రాజధాని నగరంలో సమాన హక్కు, వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి తాము కాంక్షిస్తున్నామని అన్నారు.

ఇప్పుడు తెలంగాణాకు ఉన్న రక్షణలు ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ప్రతిబంధకాలు అని ఆంధ్ర ప్రాంతంవారు అంటున్నప్పుడు దాన్ని గమనించాలని, ప్రాంతీయ సంఘం, ప్రాంతీయ బడ్జెట్ త్వరలో రద్దు కావాలని శ్రీ బసిరెడ్డి అన్నారు. అవి జరగనప్పుడు ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోరక వేరు దారి లేదని అన్నారు. ఆంధ్ర ప్రాంతంలోని ప్రజల భావాందోళన తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వము తక్షణం కొన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెసువారిని అలు నందువల్లనే తాము మంత్రులు అయ్యామనీ, కాంగ్రెసుపార్టీ శ్రేయస్సును వాంఛించే ప్రజాభిప్రాయాలను తాము ధైర్యంగా వెల్లడిస్తున్నామని చెప్పారు.



శుక్రవారం ఉదయం విజయవాడలో జై ఆంధ్ర పతాకాలతో విద్యార్థులు ఊరేగింపు జరుపుతున్న దృశ్యం.

'జైఆంధ్ర' పతాకాలతో విద్యార్థుల ఊరేగింపు

విజయవాడ, డిసెంబరు 8: "జై ఆంధ్ర" పతాకాల'ను ధరించిన విద్యార్థులు నేటి ఉదయం పి. డబ్ల్యు. డి. మైదానంనుంచి బయలుదేరి ప్రత్యేకాంధ్ర కావాలన్న నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధులలో ప్రదర్శనలు జరిపారు. నగరంలో 144 వ సెక్షన్ ఎత్తివేసిన తరువాత జరిగిన మొదటి ఊరేగింపు ఇది. ఊరేగింపులో ఇందిరాగాంధి డౌన్ నినాదాలు కూడా తొలిసారిగా ప్రతిధ్వనించాయి. ఆంధ్ర మంత్రుల రాజీనామా వారి కోరికలలో మరి ఒకటి. ఊరేగింపులో అయోలా కళాశాల విద్యార్థి శ్రీ టి. రంగారావు నాయకత్వాన ఆ కాలేజీ విద్యార్థులు, కె. వి. యస్. కళాశాల విద్యార్థులు ఆ కళాశాల విద్యార్థి నాయకులు శ్రీ కె. వి. రాఘవరావు, శ్రీ కె. ప్రసాదరావు, శ్రీ సిహెచ్. కమలాకరరావుల ఆధ్వర్యాన, పాలిటెక్నిక్ శ్రీ బి. కిశోర్‌ల ఆధ్వర్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరంతా ప్రత్యేకాంధ్ర బ్యాడ్జీలు ధరించారు. పట్టణంలో 5 వ తేదీ బంద్ తరువాత అనేక ప్రయివేటు శకటాలపై జై ఆంధ్ర పతాకాలు ఎన్. జి. ఓ.ల సమ్మె ప్రారంభమైన తరువాత వారు తీసుకున్న టాక్సీలపై వారి జెండాలు విరివిగా కనపడుతున్నాయి. ఆంధ్ర మంత్రుల వైఖరి పట్ల ఇటీవల బాగా దిగజారిన ప్రజాభిప్రాయం నిన్న వారు రాజీనామాలకై సంసిద్ధతను ప్రకటించిన దరిమిలా కొంత పెరిగినట్లు కనపడుతున్నది.

విమానం మళ్లింపు దారుల పట్టింపు

అడీస్‌అబాబా, డిసెంబరు 8: ఇథియోపియా విమాన సంస్థ విమానాన్ని ఆకాశ మార్గంలో నేడు దారిమళ్లించాలని ప్రయత్నించిన ఆరుగురిని విమానంలోని రక్షకభటులు కాల్చివేసారు. మళ్లింపుదారులో ఒక స్త్రీ కూడా ఉన్నది.

ఏడవ మళ్లింపు దారుడు గాయాలతో మరణించాడు.

త్వరపడండి

దాళ్వ పండించు రైతులకు అత్యధిక దిగుబడి నిచ్చు మేలి రకము IET 1991 విత్తనములు కేజి రు. 1 50 మాత్రము. క్రింది వారి నుండి పొందవచ్చును.

K. నవీన్,
25—27, సంజీ నగర్, సంధ్యాం-

ఆంధ్రప్రదేశ్—ఆటవీశాఖ
వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలుపనగునదేమనగా చిత్తూరు గవర్నమెంటు కాండల్ ఉడ్ (శ్రీగంధపు) డిపోనందు మహారు 5 (ఆయిదు) టన్నుల పైచిల్లీన్డ్ (శ్రీగంధపు పుడ్ మరియు మహారు 5 (ఆయిదు) టన్నుల కాండ్ ఉడ్ 1972 వ సంవత్సరం డిశంబరునెల 11 వ తేది సోమవారం మధ్యాహ్నము 2 గంటలకు చిత్తూరు జిల్లా పడమట ఆటవీ శాఖాధికారిచేగాని వారిచే నియమింపబడినవారిచేగాని బహిరంగముగా వేలము చేయబడును. ఇతర వివరములు తెలుసుకొనగోరువారు చిత్తూరు పడమట ఆటవీశాఖాధికారివద్దనుండి తెలిసికొనవచ్చును.

(సం) పి. నరసింహయ్య,
జిల్లా ఆటవీ శాఖాధికారి,
చిత్తూరు పశ్చిమ భాగము,
చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.

వేలం అమ్మకము

ఎఫ్.సి.డి. / ఎం.ఎస్.డి., జి.ఒ.సి. తిరుపతియందు తేది 13—12—72 నాడు ఉ. 9 గంటలకున్ను, మెకానికల్ & జనరల్ స్టోరు డిపో, అశోకపురం, మైసూరు సౌత్‌యందు తేది 20—12—72 నాడున్ను, మరియు జి.ఎస్.డి. పెరంబూరు, దక్షిణ రైల్వేయందు 22—12—72 నాడున్ను, ఫెర్రస్ & నాన్ ఫెర్రస్ స్క్రాపు, క్రొత్త కటింగులు, పనికిరాని లోరింగు స్టాకు, పీపాలు, వగైరాలను చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1 వారి బహిరంగ వేలములో విక్రయింపబడును (ఫోన్: 21276).

కనబడుటలేదు

నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకా, పోమలదేగడ గ్రామం గుండ్రా సుబ్బయ్య కుమారుడు, వెంకటయ్య అనబడు మతి సంబంధమువలన, ఆదివారము (3—12—72 12 గంటలనుండి మద్రాసు సిటీలో మింటు వీధినుంచి తప్పిపోయినాడు. వయస్సు: 22, 23 వల్లవర్షము, బాడీ, అడ్డపంచె, మొద్దు క్రావు, మెల్లకన్ను, ఆచూకీ తెలిసినవారు, కటారి వెంకటయ్య, నెం. 110, గోవిందప్ప నాయుకీ వీధి, మద్రాసు—1కి తెలియజేయు వలసినది యని మా ప్రార్థన, తగు బహుమతి అవశ్యగము. కటారి వెంకటయ్య.

ఆంధ్రప్రదేశ్—ఆటవీశాఖ
భద్రాచలం నార్తు డివిజను
టెండరు నోటీసు

1972—73 బారను కూపులు, 1970—71, 1971—72 సం. లో మిగిలియున్న బారనుకూపులు, 1972—73 బాంబూ ప్లాంటేషను, తదితర కూపులు కొనగోరువారినుండి నిర్ణీతమైన టెండరు ఫారములో భద్రాచలం నార్తు డివిజనల్ ఆటవీ శాఖాధికారినుండి టెండర్లు తి. 12—12—72 వ తేది ఉ. 11—00 గం. లోపుగా కోరబడ్డవి. కొనగోలుదార్లు నుండి వచ్చిన సీలు చేయబడిన టెండర్లు ఆరోజు హాజరయిన టెండరుదార్ల సమక్షమున భద్రాచలం నార్తు డివిజనల్ ఆటవీ శాఖాధికారివారిచేగాని, వారి అనుమతిపొందిన వారిచేగాని తి. 12—12—72 సా. 5—00 గం. లకు తెరువబడును. టెండరు వివరములు, షరతులు భద్రాచలం నార్తు డివిజనల్ ఆటవీ శాఖాధికారివారి కార్యాలయంనుండి పొందవచ్చును.

(సం) యస్. రామకృష్ణారావు,
డివిజనల్ ఆటవీశాఖాధికారి,
భద్రాచలం నార్తు డివిజను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భద్రాచలం నార్తు డివిజను

1972—73 సం. సి. డబ్ల్యు. ఆర్. ప్యూయల్ మరియు యస్. యస్. కూపులు మరియు కాన్సిల్ చేసిన క్లియర్ ఫెల్లింగు కూపులు 1971—72, 70—71 సం. లలో మిగిలియున్న ప్యూయల్ సి.డబ్ల్యు. ఆర్. కూపులు తదితర పంసాయము తి. 12—12—72 ఉ. 11—00 గం. జిల్లా ఆటవీ శాఖాధికారివారిగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలము చేయబడును. వేలపు షరతులు వివరములు మొదలగునవి జిల్లా ఆటవీ శాఖాధికారివారి భద్రాచలంవారి ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) యస్. రామకృష్ణారావు,
జిల్లా ఆటవీ శాఖాధికారి,
భద్రాచలం నార్తు డివిజను.

11 వ తేదీన సామూహికంగా సెలవు: పశ్చిమ, తూర్పు కృష్ణా గెజెటెడ్ ఆఫీసర్ల నిర్ణయం

గుడివాడ, డిశంబరు 8 : ప్రధాని సంచ మాత్ర పథకానికి నిరసనగా పశ్చిమ, తూర్పు కృష్ణా గెజిటెడ్ ఆఫీసర్లు ఈ నెల 11వ తేదీన మూకుమ్మడి సెలవు పెట్టుటకు తీర్మానించారు. గుడివాడ ఆర్. డి. ఒ. శ్రీ ఎస్. పి. హెచ్. శాస్త్రి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

డాక్టర్ల ఊరేగింపు

నిన్న సాయంత్రం గుడివాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు గుడివాడ రెవిన్యూ డివిజన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, ఉద్యోగులు ప్రధాన వీధులలో ప్రధాని నిర్ణయించిన పంచసూత్ర పథకానికి నిరసనగా మసుసంగా ఊరేగింపు జరిపారు.

వీరు ఊరేగింపుగా కవిరాజ కళామందిర్ నుండి ఐయిదుదేరి పురవీధులగుండా తిరిగి ఆర్. డి. ఒ. శ్రీ ఎస్. పి. హెచ్. శాస్త్రికి ఒక మెమోరాండంను సమర్పించారు.

పంచసూత్ర పథకాన్ని ముఖ్యమంత్రి అయన అనుచరులు ప్రజల ముందు వివరించే ధైర్యం లేక హైదరాబాద్, ఢిల్లీలో పోలీసు రక్షణలో కూర్చుని ఉన్నారనీ, మెమోరాండంలో విమర్శించారు. ముల్కీని పూర్తిగా రద్దుపరచాలని పంచసూత్ర పథకాన్ని ఆంధ్రులపై రుద్దవద్దని, ప్రధాని ఈ సమస్యపై నిష్పక్షపాతంగా పరిశీలించాలని కోరారు. వీటన్నిటికి పరిష్కారంగా ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు చేయాలని నూచించారు.

ఈ పూరేగింపులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు శ్రీయుతులు సి. కామేశ్వరరావు, టి. కె. పెరుమాళ్లు, ఎ. వి. రాఘవయ్య, కాజ కృష్ణమూర్తి, దిట్టకవి శ్రీరాములు, పి. హనుమంతరావు, అన్నె వెంకట రత్నమ్మ, ఎర్నేని సరోజిని, లింగం సరోజిని, ఎ. నిర్మల, గుర్రాజు హోమియోపతిక్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, విద్యార్థులు, గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శ్రీ పి. హనుమంతరావు ప్రభుతులు పాల్గొన్నారు. వెంట్రప్రగడ, రుద్రపాక, మోటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని డాక్టర్లు, వారి సిబ్బంది మొత్తం మూడు వందల మంది డాక్టా పాల్గొన్నారు. (స్వ. వి.)

సుంకర మురళీధరరావు అరెస్టు

విజయవాడ, డిశంబరు 8 : కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సుంకర మురళీధరరావును నిన్న ఇక్కడ ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధంలోకి తీసుకొని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపినట్లు ఎస్. పి. శ్రీ కె. వి. శ్రీరాంకుమార్ పేర్కొన్నారు.

దీనితో ఇంతవరకు కృష్ణాజిల్లాలో ఈచట్టం క్రింద నిర్బంధంలోకి తీసుకున్న వారి సంఖ్య ఏడుకు పెరిగింది. ఇంతకు క్రితమే స్వతంత్రపార్టీ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సుంకర సన్యనారాయణ మచిలీపట్నానికి చెందిన ఇరువురు న్యాయవాదులను గుడివాడ కళాశాల విద్యార్థి శ్రీ ఐ. మాణిక్యాలరావును ఇదే ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద రాజమండ్రి సెంట్రల్ జైలులో 'నిర్బంధంలో' ఉంచారు.

కరీంనగర్‌లో ఆంధ్ర ఉద్యోగుల రక్షణ
కలెక్టర్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 8 : కరీంనగర్‌లో కొందరు ఉద్యోగులు బదులకు సెలవులు లభించనందువలన తమ పెళ్లాం పిల్లలను ఇళ్లకు పంపివేశారనీ, కొందరు తమకు పోలీసు రక్షణ అక్కరలేదని అన్నారనీ, భయపడుతున్న వారికి మనుకు పూర్తి రక్షణ, ఇవ్వబడిందనీ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ వి. కె. శ్రీనివాస్ నిన్న ఒక ప్రకటనలో చెప్పారు.

కరీంనగర్‌లో భద్రతలేని భావము సరైనది కాదు అని కలెక్టరు అన్నారు. కరీంనగర్‌లో పెద్ద ఉద్యోగికి కత్తిపోటు తగిలినదని ఆంధ్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షులు తెలిపిన వార్త నిరాధారమైనది అబద్ధమని అన్నారు. కరీంనగర్‌లో కత్తిదెబ్బ తినిన ఉద్యోగి లేడని అన్నారు.

పెళ్లాం పిల్లలు ఇళ్లకు పంపిన వాళ్ళు ఇంకా ఉద్యోగాలు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.

బంద్ బాగా జరిగినప్పుడు ఆంధ్ర ఉద్యోగులు పనిచేస్తూ ఉండేవారని అన్నారు. కావలసినన్నీ, ఎన్ని ఆంధ్ర కుటుంబాలు అక్కడ పనిచేస్తున్నవో, ఆంధ్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షులు చూచుకోవచ్చునని కలెక్టరు ఒక సవాల్ విసిరారు.

తుపానువల్ల తమిళనాడులో 10 మంది మృతి

మద్రాసు, డిసెంబరు 8 : డిసెంబరు ఆరవ తేదీన తమిళనాడులోసంభవించిన తుపాను వలన 10 మంది మరణించారనీ, దక్షిణ ఆర్కాట్ జిల్లాలో రోడ్డురవాణా, కమ్యూనికేషన్‌లు పూర్తిగా ధ్వంసమైనాయనీ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు శాసనసభలో పేర్కొన్నారు.

మద్రాసులో ముగ్గురు, దక్షిణ ఆర్కాట్ జిల్లాలో నలుగురు, తంజావూరు జిల్లాలో ముగ్గురు మరణించినట్లు ఆయన అన్నారు.

మద్రాసు నగరంలో 21 వేల కుటుంబాలకు పైగా యీ తుపానువలన నష్టపోయినట్లు, ఒక్కొక్క కుటుంబానికి సంబైరూపాయల చొప్పున యిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వెంటనే స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ హండే ప్రసంగిస్తూ శాసన సభలో ప్రతిపక్షాల పట్ల అమర్యాదకరంగా ప్రవర్తిస్తున్నట్లు నిమర్శించారు. తుపాను గురించి చర్చకై తాము ఒక వాయిదా తీర్మానాన్ని పంపామనీ, ముఖ్యమంత్రి ప్రసంగానికి ముందు తమ తీర్మానాన్ని పరిశీలించి ఉండవలసిందనీ ఆయన అన్నారు. స్వతంత్ర పార్టీ నాయకుడు పంపిన వాయిదా తీర్మానం తమకు చేరలేదని ఉప సభాపతి శ్రీ శ్రీనివాస్ అన్నారు.

రాష్ట్ర సమైక్యతకు శ్రీ తెన్నేటి నాయకత్వం
శ్రీ పాగ పుల్లారెడ్డి విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, డిశంబరు 8 : దేశసేవలో పండిన అనుభవము కలిగినటి విశాలాంధ్ర సంస్థాపనకు నడుము బిగించి అగ్రేసరులై కృషిచేసినటువంటి, తెనుగు ప్రజలంతా భక్తిప్రపత్తులతో గౌరవించేటటువంటి శ్రీ తెన్నేటి విశ్వనాథపంతులుగారు తెనుగు దేశంలో ఉద్రేకాలు, ఆవేశాలు తగ్గడానికి ఆంధ్రప్రదేశ్ సమైక్యతను రక్షించడానికి ముందుకు రావాలని సమైక్య ఆంధ్రసంస్థ సమావేశ కర్తలలో ఒకరు, విశాలాంధ్ర ఏర్పాటులో పనిచేసిన తెలంగాణా నాయకులు శ్రీ బాగపల్లా రెడ్డి విశ్వనాథం గారికి ఒక విజ్ఞప్తి చేశారు.

ఎంతకాలముగానో కలలుగన్న విశాలాంధ్ర సంరక్షణకు, తెనుగుజాతి సర్వతోముఖాభివృద్ధికి పనిచేసే నాయకులకు శ్రీ విశ్వనాథముగారు నాయకత్వము వహించాలని, భిన్న అభిప్రాయములు కలవారిని ఒక త్రాటిపైకి తేవాలని శ్రీ పుల్లారెడ్డి ఒక విజ్ఞప్తి చేశారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కార్యవర్గం
ఈ 10 న ఏలూరులో సమావేశం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, డిసెంబరు 8: డిసెంబరు 7 వ తేదీనుండి ఎన్. జి. ఒ. లు చేస్తున్న సమ్మెలో చేరటమా, లేక పోతే విడిగా నిరవధిక సమ్మె జరపటమా అనే అంశం పై నిర్ణయం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర కేంద్ర సంఘం కార్యవర్గం యీ నెల 10 వ తేదీన ఏలూరులో సమావేశం జరుపనున్నట్లు సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఎం. రసూల్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

దీనినే ఆహ్వానంగా భావించి జిల్లా సంఘాల అధ్యక్షులు, యితర కార్యనిర్వాహకులు యీ సమావేశానికి రావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కోనసీమలో 1500 మంది ప్రభుత్వ సిబ్బంది సమ్మె

అమలాపురం, డిసెంబరు 8 : కోనసీమలో ఎన్. జి. ఒ. లు, నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర విద్యుత్ఛక్తిబోర్డు సిబ్బంది సుమారు 1500 మంది నిన్న సమ్మెలో పాల్గొన్నారు.

సమ్మె పూర్తిగా, ప్రశాంతంగా జరిగింది. (స్వ.వి.)

లాహోర్ ఒప్పందం ఫలితం
ఢాకా చౌక్ నుంచి సైనిక దళాల ఉపసంహరణకు పాక్ సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబరు 8 : వివాదగ్రస్థం గా వున్న ఢాకా చౌక్ ప్రాంతంపై భారత్, పాక్‌ల మధ్యగల విభేదాలను జనరల్ మానెక్‌షా, జనరల్ టిక్కాఖాన్‌ల మధ్య నిన్న పరిష్కారం కుదిరింది.

ఉభయ దేశాలకు చెందిన సీనియర్ సైనికాధికారులు వచ్చే సోమవారంనాడు సుచేత్‌గర్‌లో సమావేశమై అదీనరేఖను ఖరారు చేస్తారు.

మానెక్‌షా, టిక్కాఖాన్‌ల మధ్య నిన్న లాహోర్‌లో మూడు గంటలపాటు చర్చలు జరిగిన తర్వాత పరిష్కారం కుదిరింది. వెంటనే లాహోర్, ఢిల్లీలో పై విధంగా సంయుక్త ప్రకటన వెలువడింది. ఈ సంభాషణలు పరస్పర అవగాహనతో, సుహృద్భావ వాతావరణంలో జరిగినట్లు పేర్కొనబడింది.

అదీనరేఖ చండ్‌రంగంనుంచి పర్తాపూర్ రంగంవరకు వుంటుంది.

గత అక్టోబరు 22 వ తేదీన పాకిస్తాన్ లేవనెత్తిన ఈ వివాదం నిన్న సంతృప్తికరంగా పరిష్కారమైందని ఢిల్లీలో అధికారవర్గాల వారు చెప్పారు.

ఢాకా చౌక్ ప్రాంతం అదీనరేఖ వెంబడి లేదనీ, ఇది అంతర్జాతీయ సరిహద్దు వద్ద కబదనీ, అందుచేత పాక్ దళాలు ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని నిన్న కుదిరిన పరిష్కారంలో వున్నట్లు తెలుస్తున్నది.

ఈపరిష్కారం ఫలితంగా సిమ్లా ఒప్పందంలోని అంశాలను అమలు పరచడానికి ముందుకు పోవచ్చునని ఢిల్లీవర్గాలవారు అన్నారు.

అదీనరేఖపై ఒప్పందం కుదిరినందునఅక్రమిత ప్రాంతాలనుంచిఉభయదేశాల సేనలు అంతర్జాతీయ సరిహద్దులకు తరలించబడతాయి.

నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ ఒక ప్రకటన చేస్తూ, అదీనరేఖను ఉభయదేశాలు అంగీకరించిన రెండు వారాలలో సేనల ఉపసంహరణ పూర్తి అవుతుందని చెప్పారు.

సేనల ఉపసంహరణ తర్వాత సుస్థిర శాంతి, కైదీల విడుదల, కాశ్మీర్‌పై తుది పరిష్కారం, దౌత్య సంబంధాల పునరుద్ధరణ వంటి సమస్యలపై అధినాయక సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు జరుగవలసివున్నది.

యుద్ధకైదీల విడుదల వ్యవహారం బంగ్లాదేశ్‌ను పాక్ గుర్తించడంపై ఆధారపడి వున్నదని శ్రీ సింగ్ స్పష్టం చేశారు.

తమ మధ్య సంతృప్తికరమైన పరిష్కారం కుదిరిందని, సేనల ఉపసంహరణ విషయంలో భారత్ ఎంతమాత్రం జాగు చేయదని జనరల్ మానెక్‌షా నిన్న లాహోర్ నుంచి ఢిల్లీకి బయలుదేరే ముందు పత్రికల వారితో చెప్పారు.

జాతీయ బ్యాంకులకు కొత్త డైరెక్టర్ల బోర్డుల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 8 : జాతీయం చేయబడిన 14 బ్యాంకులకు కొత్త డైరెక్టర్ల బోర్డులను ఏర్పాటు చేశారు.

1970 జూలైలో ఏర్పాటైన మొదటి బోర్డుల స్థానంలో ఇవి ఏర్పాటు అయ్యాయి.

డిసెంబర్ 11 నుంచి ఈ కొత్తబోర్డులు తమ బాధ్యతలు స్వీకరిస్తాయి.

ఈ కొత్త బోర్డులు ఏర్పాటు కావడంతో కస్టోడియన్లు, డైరెక్టరులుగా తొలగుతారు.

అధికార ప్రకటనసరించి ప్రతిబ్యాంకు డైరెక్టర్ల బోర్డులోను 9 నుంచి 11మంది డైరెక్టర్లు ఉంటారు. త్వరలోనే మరికొందరి నియామకం జరుగుతుంది. బ్యాంకు అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు రిజర్వు బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు నుంచి ఇద్దరు అధికార ప్రతినిధులు, ఉద్యోగుల నుంచి ఇద్దరు ప్రతినిధులు, డిపాజిట్ దారుల నుంచి ఒక ప్రతినిధి కూడా వుంటారు.

విద్యావేత్తలు, జర్నలిస్టులు, రైతులు, వెనుకబడిన, గిరిజన ప్రాంతాలకు చెందిన వారినుంచి ఒక ప్రతినిధి కూడా డైరక్టర్ల బోర్డులో వుంటారు.

పార్లమెంటునే ఆమోదించబడిన బ్యాంకుల జాతీయీకరణ చట్టం ద్వారా రూపొందించబడిన పథకం కింద ఈ కొత్త బోర్డులను ఏర్పాటు చేశారు.

తెలంగాణా విద్యార్థుల నిరవధిక సమ్మె

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, డిశంబరు 8 : ముల్కీ నిబంధనలను పూర్తిగా అమలు జేయాలని కోరుతూ నేటినుంచి నిరవధికంగా తరగతులను బహిష్కరించాలని తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం మొన్న నిశ్చయించింది.

ఈ సమావేశానికి శ్రీ జి. నంజర్ అధ్యక్షత వహించారు. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు అయిన సంఘం అధ్యక్షుడు సర్దార్ ప్రాదయనాద్‌సింగ్ స్థానం తాత్కాలిక అధ్యక్షునిగా శ్రీ రజాహుస్సేన్ అజాన్‌ను ఎన్నుకున్నారు.

తెలంగాణా ప్రజలు అభివృద్ధానికి అనుగుణంగా వ్యవహరించవలసిందని తెలంగాణా మంత్రులకు, శాసన సభ్యులకు, పత్రికలకు విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానం ఆమోదించారు.

సుబ్బారెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లేఖలు కాంగ్రెసు అధ్యక్షులకు అంద జేశామన్నారు.

సమైక్యఆంధ్రప్రదేశ్‌నే తాముకోరుతున్నామని, తెలంగాణా ప్రాంతీయసంఘం, ప్రత్యేక బడ్జెట్లకు ఒక గడువు ఉండాలని, ప్రజలైతే అది వెంటనే రద్దు చేయాలని కోరుతున్నారని తెలిపామన్నారు.

కొందరు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారు కదా అని ప్రధాని తెలిసిన దానికి తాము సమైక్య ఆంధ్రప్రదేశ్‌నే కోరుతున్నామని చెప్పామని ఉపముఖ్యమంత్రి అన్నారు.

రాజధాని నగరంలో ఆంధ్రులకు సమాన హక్కులు, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు చేయడం అవసరమని తాము ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షులకు స్పష్టంగా తెలియజేశామన్నారు.

తమ రాజీనామాలు ఆమోదించవలసిందిగా తాము కోరామని మంత్రి శ్రీ బసిరెడ్డి అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రధానితో తాము 5 నిముషాలేపు జరిపిన ఇంటర్వ్యూలో ఆంధ్రప్రాంతంలో పరిస్థితి ఆమెకు వివరించి, ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాల అర్థికాభివృద్ధికి ఉదార వైఖరిని అవలంబించాలని, తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్ రద్దు చేయాలని, శీఘ్రంగా ఆంధ్రకు కూడా ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

ఇది ఉభయ ప్రాంతాల భావోద్రిక్తతకు సంబంధించిన సమస్యను తాను తన సహచరులతో సంప్రతించి నిర్ణయించగలనని ప్రధాని చెప్పారని ఆయన అన్నారు.

తమ రాజీనామాలు ఇప్పుడు అధిష్టాన వర్గం చేతిలో కలవని, రానున్న కొద్ది రోజులలో తమ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం కాగలదని ఆయన అన్నారు.

తాము పోర్టాలను కోరడం లేదని ముక్తకంఠంతో ప్రధానికి స్పష్టం చేశామని కూడా ఆయన చెప్పారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ బసిరెడ్డి మాట్లాడుతూ తమ రాజీనామాలు ఆమోదించవలసిందిగా తాము కోరామని చెప్పారు. మంత్రివర్గం వెలుపలవుంటే సమైక్యత విషయంలో ప్రజాభిప్రాయాన్ని తాము మలచగలమని మంత్రులు ఆశిస్తున్నారని ఆయన అన్నారు.

ఆంధ్రప్రాంతంలో ప్రజలు పంచసూత్ర పథకంతో సంతృప్తి చెందలేదని, వారు దీనికి ప్రత్యామ్నాయంగా పోర్టాలనుకోరుతున్నారని, ఆంధ్ర ప్రజలను సంతుష్టి పరచేందుకు కొన్ని చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు.

రాష్ట్రంలో నాయకత్వం మార్పును మీరు కోరుతున్నారా?అని ప్రశ్నించగా, ఈ ప్రశ్న ఎంతమాత్రం సంబంధం లేనిదని, తమ చర్య ఇందుకు ఉద్దేశించబడినది కాదని శ్రీ బసిరెడ్డి అన్నారు. తెలంగాణాకు రక్షణలు కొనసాగించడం సమైక్యతకు ఆవశ్యకంకనుక, సాధ్యమయినంత త్వరలో వాటిని రద్దు చేయాలన్నది తమ విధానమని, కానిచో ఆంధ్రకు కూడా అలాంటి రక్షణలు ఇవ్వాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు.

ప్రత్యామ్నాయంగా మాత్రమే తాము ఆంధ్రకు ప్రాంతీయ సంఘాన్ని కోరుతున్నామని, ఒక వేళ అది ఏర్పాటైనా తెలంగాణా ప్రాంతీయ సంఘాల రద్దుకు గడువు నిర్ణయించాలని తాము వాంచిస్తున్నామని ఆయన అన్నారు.

హైదరాబాద్ క్రికెట్ డ్రా

హైదరాబాద్, డిశంబరు 8 : ఎం. సి. సి. జట్టుకు, ప్రెసిడెంట్ XI జట్టుకు మధ్య ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీ నిన్న డ్రాతో ముగిసింది. స్కోరు ప్రెసిడెంట్ XI అయిదు వికెట్లకు 317 పరుగులు, రెండు వికెట్లకు 84 పరుగులు, ఎం. సి. సి. 7 వికెట్లకు 321 పరుగులు.

దేహపుష్టికి ఆరోగ్యానికి
కుండిన-డిగోలాలాబార్యులవారి
జీవామృతం
నేటి నుంచి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ఖైనేట) లిమిటెడ్
మద్రాసు-17.

కొత్త యేడాది పాపులారిటీ పోటీ

ఈ పత్రిక చదివేవారి కందరికి — వేలాది రూపాయలు గల పరిశీ బహుమతులను గెల్చుకోండి. ఎంట్రీ ఫీజు లేదు.

మొదటి బహుమతి : ఒక స్కూటర్ విస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్.
రెండవ బహుమతి : ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమెరా లేక టెలివిజన్.
మూడవ బహుమతి : (540) యూనికా సూపర్ బ్లేడ్స్ జపాన్ తయారువలె 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ ధర రు. 275/— నాలుగవ బహుమతి : (10) యూనికా జూనియర్ జపాన్ తయారువలె 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర రు. 250/—

మీరు చేయవలసినది యేమనగా

పైన చూపబడిన ఖాళీ గళ్ళలో 3 (మూడు) నుండి 18 (పద్దెనిమిది) వరకు గల అంకెలను అడ్డంగా నిలువుగా లేక ఎడుకెదురు మూలలు ఎట్లు కూడినా మొత్తం 42 (వంద్రెండు) వచ్చునట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రమే ఉపయోగించవలెను.

ఎంట్రీ ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక పాపులారిటీ పోటీ మాత్రమే.

పోస్టుచేయుటకు ఆఖరు తేది 25—12—72. ఫలితములు తేది 28—12—72 సోయుమునకై మొత్తము 38 గల నమూనా.

3	3	16	6
4	8	15	11
14	10	5	9
7	17	2	12

పోటీ నిబంధనలు : (1) ఎంట్రీలను పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి. (2) నకలణలు, దిద్దుబాటు గలవి అంగీకరింపబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము భాయిమైనది. చట్టబద్ధమైనది, ఈ పోటీ విషయములో ఇది యొక్క ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీల యొక్క నక్రమము ఆఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. బహుమతులు వరుసగా యివ్వబడును. (5) మొదటి బహుమతి (1) మా ఆఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సక్రమంగా నున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1)పైన అడ్డంగా నున్న మూడు వరుసలలో సమానంగా నున్నవానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (540)మా ఆఫీషియల్ రిజల్టు యే వరుసగాని యే అంకెగానిసమానముగా నున్నవానికి ఇవ్వబడును. (8) నాలుగవ బహుమతిని ఈ డ్రాలో సంతృప్తికరముగా పాల్గొనదగి (10) ఎంట్రీలన్నీలకు ఇవ్వబడును.(9) గెలుపొందినవారు నగదు బహుమతులను పొందుటకు పోస్టేజీ, ప్యాకింగు, రైలు సెన్సు ఫీజు చెల్లించవలెను. (10) 3 వ బహుమతి పొందినవారు పైన చెప్పబడిన ఖర్చులతోకూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. మరియు మా నిబంధనలకు లోబడియుండవలెను. (11) ఫలితములు ప్రకటింపబడిన వెంటనే రైలు సెన్సు ఫీజు వగైరా చెల్లించవలసినదిగా విజేతలకు ఒక ఉత్తరం పంపబడును. (12) పరితములు ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపుటకు: 45 పైసల స్టాంపులు పంపవలెను. (13) ఒక కుటుంబం ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను. (14) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే వ్రాయండి. (15)కటింగ్సు లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగానికి ఉంచుకోండి.

Director - Contest Department
World Famous Corporation (India)
2820, Pacca Katra, DELHI—6.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 5

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1973 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated during the period 1-1-1964 to 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 8th January, 1973 (22nd January, 1973 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. No. 7 permanent but appointment will be made on temporary basis. Posts at S. No. 1 temporary but likely to continue indefinitely and be made permanent. Posts at S. Nos. 2, 3, 4, 5, 8 and 11 temporary but likely to continue indefinitely. Posts at S. No. 9 temporary but likely to continue on year to year basis. Posts at S. Nos. 6 and 10 temporary but likely to continue.

One post at S. No. 10 reserved for Scheduled Castes candidates. One post at S. No. 9 reserved for Scheduled Tribes candidates. One post each at S. Nos. 7 and 8 reserved for Scheduled Castes candidates failing which reserved for Scheduled Tribes

'ముల్కీ'కి సమైక్యతకు పొంతన అసంభవం

రాష్ట్ర విభజనవల్ల కష్టాలకన్నా ప్రయోజనాలే ఎక్కువ: శ్రీ తెన్నేటి ఉద్ఘాటన

విజయవాడ, డిశంబరు 8: "రాష్ట్ర విభజన వలన ప్రధాన మంత్రి ఆరోపిస్తున్న కష్టాల లాంటి మేమీ"రావు. పేర్పాటువల్ల కోర్టు పరిభాషలో చెప్పాలన్నా "ప్రయోజనాలే"ఎక్కువ. "ముల్కీ" అనేది అరికాలుల 'ముల్లు' లాంటిది. అది వుండగా రెండు ప్రాంతాలు కలసి అడుగు వేయటం అసంభవం"అని శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న సాయంకాలం యిక్కడ ఆంధ్ర న్యాయవాదుల మహాసభలో వివరించారు.

1956 నుంచి జరిగిన చరిత్రను వివరిస్తూ శ్రీ తెన్నేటి, ప్రధాని మాటలు, శ్రీ పవన్ మాటలు చివరిదాకా విన్నప్పటికీ 1974 దాటి యీ ముల్కీలను ఆంధ్రుల మీద రుద్దుతారన్న అభిప్రాయం కలుగ లేదు. కాని చివరిక్షణంలో ధర్మరాజుకు ఐదువూళ్ళు యిస్తే చాలునన్న తీరున యీ పంచశీలను ఆమె ప్రకటించింది అని తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

1969 లోనే మనకు కావలసిన కను విప్పు ఉప్పటికైనా కాకపోతే వీళ్లేదు ఆ పెచ్చరిస్తూ, 1956 లోనే పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్రులపై ఒక 'శీల'(మేకు) బిగింది. "65లో "69 లో, 72 లో యిట్లా ఒక్క "శీల"(అనగా మేకు)వంతున ఐదు "శీల"లు దిగగొట్టబడినట్లే. ఇక లాభం లేదు. పెద్దమనుషుల ఒప్పందం ముమ్మారు పొడిగిస్తే ముమ్మారు అభిప్రాయ భేదాలు ఎక్కువైనాయి. "ముల్కీ" మనల్ని పరిపాలిస్తున్నంతకాలం మెజారిటీలో వున్నా లాభం లేదు"అని శ్రీ తెన్నేటి పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ ప్రభుత్వం ప్రతిపాదన ప్రస్తావించి అటువంటిదేమీ అక్కరలేదు. "వున్న ప్రభుత్వాన్ని నడవకుండా చేయండి. ఇప్పుడు అన్ని వయస్సుల కుర్రవారు నడుం కట్టి ఉద్యమంలో ఉన్న దశలో యిదేం కష్టం కాదు" అన్నారు.

శ్రీ తెన్నేటి "తెలంగాణా వారికి పాపం చాలా కష్టాలున్నాయి.అని చమత్కరిస్తూ తొమ్మిదిమంది చీఫ్ ఇంజినీర్‌లకు ఆరుగురు వారే అంటే శ్రమవారిదేగా. 35 మంది ఐ. ఏ. యస్.వారు వారు, మనవారు 17 మంది. యిలాంటిదే వారి బాధలు. మొత్తం దేశంలో మిగులు నిధులున్న ప్రాంతం తెలంగాణా ఒక్కటేనని వాఖ్యానించారు.

ఉమ్మడి కార్యక్రమం

ఉద్యమంలో అన్ని వర్గాల వారి మధ్య సమన్వయం కావాలి. ఒక ఉమ్మడి కార్యక్రమంతో అందరూ కలియాలి అని శ్రీ విశ్వనాథం నూచించారు.

ఇక సుప్రీంకోర్టు తీర్పు అంతా తెలంగాణావారికే ఇచ్చేసింది అని అందరూ తీర్పు పూర్వాపరాలు పరిశీలించకుండా అంటున్నారు. ఇది పొరపాటు. పంచశీల పథకం బిల్లు అయ్యాక 'కోర్టు'కు పోయి దీనిని ఎదుర్కొనే అవకాశాలు అనేకం ఉన్నాయి. సిద్ధంగా ఉండండి" అని ఆయన న్యాయవాదులను హెచ్చరించారు.

"మంత్రుల వైఖరి ప్రస్తావించి వారు కూడా సంతకాలు సంతోషంగా పెట్టి ఉండరు . . . .వారిలో కొందరైనా మీ ముందుకు వస్తారేమోనన్న ఆశ ఉంది" అన్నారు.

మొదటి నుంచి సమైక్యత కోసం మనం కష్టాలు కొని తెచ్చుకున్నాం. ఇక పీటిలో కొనసాగలేము. విడిపోవడం లాభం అని శ్రీ తెన్నేటి తమ ప్రసంగం ముగించారు.

శ్రీ లచ్చన్న ప్రసంగం

అదే న్యాయవాదుల మహాసభ వేదికపై నుంచి వెను వెంటనే ఆంధ్ర ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ న్యాయవాదులు 1942 తరువాత తిరిగి తొలిసారిగా ప్రజల సమస్యపై నడుం కట్టి ఉద్యమంలోకి దూకినందులకు ప్రశంసించారు.

1956 పెద్దమనుషుల ఒప్పందంలో 10 సంవత్సరాల కాలపరిమితి ఉంది. 1969 ఒప్పందం అష్టపూత్ర పథకంతోనే పోయింది. ఇక షరతుల మీద సమైక్యత అనటం కాలహరణం మాత్రమే. ప్రత్యేక ఆంధ్రకన్నా గత్యంతరం లేదని ఉద్ఘాటిస్తూ శ్రీ లచ్చన్న ప్రధాని నిర్ణయం కేవలం ఆంధ్రులపై కక్ష"బూని చేసింది మాత్రమే నని ఖండించారు. సంవత్సరానికి రు. 50 కోట్లుదాకానైనా ఆంధ్ర నుంచి తెలంగాణా అదనపు విద్యలకు పైకం పోతున్నది అని ఆయన అన్నారు. ఇప్పుడు మన రాష్ట్రంలో రెండు సమాంతర ప్రభుత్వాలున్నాయి. వాటిని మనం వేరు చేయటమే మేలు అన్నారు. ఎం. ఎల్. ఏ. శ్రీ ఎడ్లపాటి వెంకటరావు ఉద్యమానికి వ్యతిరేకంగా, ఏ పదితో తమో వ్యతిరేకులు ఉండవచ్చును. కాని వారిని పరుకు చేయక ముందుకు సాగాలి అని, సి. ఆర్. పి. ని ప్రజలలో భీతావహాన్ని కలిగిస్తున్నది కనుక ఉపహరించాలి అని అన్నారు. శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (ఎం. ఎల్. సీ.) న్యాయవాదులు, వైద్యులు, ఉద్యమకారులకు వకాల్తాలు, వైద్యాలు చేస్తామని దీక్షబూనాలని విజ్ఞప్తి చేశారు.



వేజెండ్ల—మణిపురం స్టేషన్లమధ్య 6వ తేదీ అర్ధరాత్రి పట్టాలు తప్పి, ప్రమాదంపాలైన గూడ్సు బండి వ్యాగన్లను చిత్రంలో చూడవచ్చు

ప్రధాని పథకాన్ని శాసనసభా కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించలేదు

ఆరుగురు ఆంధ్ర ఎం.ఎల్.ఏ.ల ప్రకటన

హైదరాబాద్, డిశంబరు 8 : ముల్కీ సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రి పంచసూత్ర పథకాన్ని శాసనసభా కాంగ్రెసు పక్షం ఏకగ్రీవముగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి చెప్పుకోవడం శోచనీయమని శ్రీ కుడివూడి ప్రభాకరరావు సహా ఆరుగురు కాంగ్రెసు శాసనసభ్యులు పేర్కొన్నారు.

సర్వశ్రీ కుడివూడి ప్రభాకరరావు, పి. పీటర్‌పాల్, వసంత వాగేశ్వరరావు, బి. గోపాల రెడ్డి, ఎ. కోటయ్య, పి. వెంకట్రావు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు ఇక్కడ సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రంలో పై విషయం స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి నూచించిన పంచసూత్ర పథకం మూలంగా ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా పంచసూత్ర పథకం గురించి స్పష్టమైన వివరణ చేయవలసినదిగా వారు ముఖ్యమంత్రిని కోరారు. తాము కేంద్రం నుండి వివరాలను పొంది, ఢిల్లీనుంచి తిరిగివచ్చాక పంచసూత్ర పథకం గురించి స్పష్టం చేయగలమని ముఖ్యమంత్రి తెలిపినట్లు శ్రీ పీటర్‌పాల్ చెప్పడించారు.

విద్యార్థుల చేతుల్లో ఎం. ఎల్. ఏ. ఇక్కట్లు

విజయవాడ, డిశంబరు 8 : విన్న మధ్యాహ్నం శాసనసభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు, కోలవెన్ను, కంకిపాడుల మధ్య విద్యార్థి ప్రదర్శకుల చేత అతి క్లిష్ట దశ నుంచి బయటపడ్డారు. కారులో బందరు వెళ్తూ ఉన్న శ్రీ భాస్కరరావును విద్యార్థులు ఆపి ఘెరావో చేసి, రాజీనామా చేయమని కోరారు. "పార్టీ ఆదేశాలమీద మాత్రం తాము అట్టే పనిచేస్తామని" వారు పేర్కొన్నమీదట విద్యార్థి ప్రదర్శకులు వారిని చుట్టుముట్టి పసుపు, కుంకుమ వారి మొహానికి రాసి, చేతులకు 'గాజులు' తొడిగినట్లు తెలిసింది. ఈ 'ఆగడం' కారణంగా బందరు రోడ్డుపై మధ్యాహ్నం వాహనాల రాకపోకలు చాలా సేపు నిలిచిపోయాయని విద్యార్థులు శాసన సభ్యునికి చేసే నిమిత్తం ప్రయాణికులు బస్సులలోని స్త్రీల వద్ద గాజులు అడిగి తెచ్చారని ఒక విద్యార్థి ప్రతినిధి చెప్పారు.

పన్నుల నిరాకరణకై ప్రజలకు ఆంధ్ర న్యాయవాద సభ విజ్ఞప్తి

17దాకా కోర్టుల బహిష్కరణకు ఏకగ్రీవతీర్మానం

విజయవాడ, డిశంబరు 8 : ప్రభుత్వానికి ప్రజలు కట్టవలసిన పన్నులు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొనమని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని, అట్టి సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రోత్సహించాలని, ఆంధ్ర న్యాయవాదుల మహాసభ నిన్నిక్కడ ఏకగ్రీవముగా తీర్మానించింది. ఆంధ్ర ప్రాంతపు న్యాయవాదులంతా ముక్తకంఠంతో ప్రధాని పంచసూత్ర పథకాన్ని ఇక్కడ ఖండించిన దరిమిలా హైదరాబాద్ వాసి కురుస్తున్నా మధ్యాహ్నం స్థానిక నటరాజ హోటల్‌లోకి సభాస్థలిని మార్చి చర్చ కొనసాగించి మొత్తం 13 తీర్మానాలను ఆమోదించారు.

ఈ లోగా కనీసం ముగ్గురు ప్రభుత్వోద్యోగులు అయిన న్యాయవాదులు తమ తమ పదవులకు సభాముఖంగా రాజీనామాలు ప్రకటించారు. సాయంకాలం 'టీ' విరామ సమయంకూడా 'వద్దు, 'వద్దు' సభను కొనసాగించండి అని నాలుగున్నర గంటల పిలుపు నిస్తూ తీర్మానించారు. సభవారి 5వ తీర్మానం 17వ తేదీవరకు లేదా కార్యాచరణ సంఘంవారు ఎంత కాలం అంటే అంత కాలం దాకా కోర్టులు బహిష్కరించాలి అని న్యాయవాదులందరినీ ఆదేశించింది.

ఆంధ్ర బార్ ఫెడరేషన్

ఆంధ్ర లాయర్లను ముందుకు నడిపే ఒక కార్యాచరణ సంఘం వేయాలని, ఆంధ్ర బార్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు.

ఆంధ్రలో పి. ఆర్. పి. ఉపసంహరణ, కాల్బులపై వ్యాయవివారణ ముప్పుగు నవి ఇతర తీర్మాన అంశాలు.

భవిష్యత్తుకు ముప్పు వస్తే ఎట్టి త్యాగమైనా ఎక్కువకాదు

సమ్మె సందర్భంగా ఆంధ్రప్రాంత ఎన్.జి.వో.లకు శ్రీ ఐ. బి. రామకృష్ణరావు పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 8 : అనుకున్న ప్రకారం, ఆంధ్రప్రాంత ఎన్. జి. వో.ల 10 రోజుల సమ్మె నిన్న ప్రారంభం అయిందని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు, కార్యదర్శి శ్రీ వై. ఎస్. ఎస్. మూర్తి నిన్న ఒక ప్రకటనలో తెలియచేశారు.

వివిధ జిల్లాల నుంచి అందిన వార్తలను బట్టి సమ్మె సంపూర్ణంగా జరిగిందనీ, 97 శాతం నుంచి, 100 శాతం మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారనీ తెలుస్తున్నది.

సమ్మెదారుల అభ్యర్థనపై, వివిధ జిల్లాలలో గెజిటెడ్ అధికారులు తమ కార్యాలయాలనుంచి వెళ్ళిపోయారని, ఆ ప్రకటనలో వారు తెలిపారు. రాజధానిలో, 75 శాతం మేరకు సమ్మె జరిగింది. నగరంలోని ప్రత్యేక పరిస్థితులు, ఆఫీసులలో వివిధ వర్గాలకు చెందిన సిబ్బంది పనిచేస్తూ వుండడం దీనికి కారణం. ఇది కాక ఉద్యోగులను భయభ్రాంతులను చేయటానికి ప్రయత్నిస్తూ పోలీసు బలంసాగించబడుతున్నది. డి. పి. ఐ. ఆఫీసులో అయిదవతేదీన జరుపు తలపెట్టిన ఆంధ్రప్రాంత ఉద్యోగుల సమావేశం జరగటానికి వీలులేకుండా చేశారు. ఉద్యోగులు ఏదో తిరుగుబాటు చేస్తున్నట్లు లారీల నిండా సి. ఆర్. పి. దళాలను ఆ ప్రాంతానికి సమీపంలో రప్పించి వుంచారు.

పత్రికలలో వార్తలు మా భయాలను ఋజువు చేస్తున్నవి. ముల్కీ నిబంధనలు మొదటి తేదీ నుంచి, అమలు చేయటం భాయం అనిపిస్తున్నది. ఉద్యోగుల నిష్పత్తిలో ఉమ్మడి తెలంగాణా ఉమ్మడి పద్ధతిని అనుసరించటంవలన దారుణమైన ఫలితాలు నిర్వచినవి. ఇట్టి చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తేతప్ప, తమకు భవిష్యత్తు లేదనే సంగతి రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతీయులైన ఉద్యోగులకు ముఖ్యంగా రాజధానిలోని ఆంధ్రప్రాంతీయులైన ఉద్యోగులకు గట్టిగా తెలుసు అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంకా వారు యిలా ఉద్యోగులను ఉద్బోధిస్తూ తమ ప్రకటనలో పేర్కొన్నారు: సమ్మెవలన కొన్ని ఇబ్బందులు రాగవు. అయితే త్యాగాలకు సిద్ధపడాలి. మన గౌరవ ప్రతిష్టలు, మానం, భవిష్యత్తు, వీటన్నిటికీ విఘాతం కలుగనున్న సందర్భంలో అడ్డుకునే సమయంలో, ఏ త్యాగమయినా వలే, ఎక్కువకాదులని వారు హెచ్చరించారు.

'అగాధాన్ని' సృష్టించే ప్రధాని పథకం: రాష్ట్ర సంస్థాకాంగ్రెస్‌చే పూర్తిగా తిరస్కృతి

విజయవాడ, డిశంబరు 8: ఆంధ్రప్రదేశ్ సంస్థా కాంగ్రెసు కార్యవర్గం అధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు అధ్యక్షతన నిన్న మధ్యాహ్నం ఇక్కడ సమావేశమై వాలుగు గంటల సేపు క్షుణ్ణంగా చర్చించిన తరువాత, ప్రధాని ముల్కీ సమస్యపై ప్రకటించిన పంచసూత్ర పథకం కేవలం పక్షపాతంగా ఉన్నదని, దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతాల మధ్య అగాధం ఏర్పడుతుందని ఖండిస్తూ దానిని పూర్తిగా తిరస్కరించింది. 13 మందితో 9 మంది కార్యవర్గ సభ్యులు హాజరైన ఈ సమావేశం పై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ ప్రధాని పథకం అమలు 1977లోను 1980 లోను అల్లర్లకు కారణం అవుతుంది కను! ముల్కీ నిబంధన శాశ్వతంగా పరిష్కరించాలి అని కోరుకు ఆంధ్ర సంస్థా కాంగ్రెసు కార్యవర్గం ఈ దిగువ సూచనలను చేస్తున్నది అని కూడా తీర్మానం వివరిస్తూ ఈ సూచనలు చేసింది 1 ముల్కీ నిబంధనలను వెంటనే రద్దు చేయాలి ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రజల న్యాయబద్ధమైన హక్కులకు అనుగుణంగా ప్రాంతీయత గాక పేదరికం ప్రాతిపదికగా ఒక చట్టాన్ని అభివృద్ధిపరిగాను చేయాలి. 2. ఏ ప్రాంతానికైనా వేరే బడ్జెట్ ఉండరాదు. 3. ఏ ప్రాంతానికి ప్రాంతీయ సంఘాలు ఉండరాదు.

ఈ కార్యవర్గం మరొక తీర్మానంలో పై తీర్మానంలో సూచనలను సమైక్యతకై అమలు చేయటానికి ప్రభుత్వానికి సాధ్యం కాకపోతే సంస్థా కాంగ్రెసుకు వేరే రాష్ట్రాన్ని కోరటంకన్నా మరో ప్రత్యామ్నాయ మార్గం లేదు. అంతేగాక ఈ లక్ష్యాన్ని చేరటానికి శాంతియుత పోరాటం చేయాలని కూడా పా[illegible] రాష్ట్రంలోని తమ పా[illegible] భాగా [illegible] అవేశిస్తుంది అని ఉద్ఘాటించారు. ఈ కార్యవర్గం శాంతియుతంగా పోరాడి తమ ప్రాణాలను సైతం ధారపోస్తున్న ఆందోళనకారులకు మద్దతు ప్రకటించింది. మరొక తీర్మానంలో కాల్బులలో మరి అయినవారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించింది. వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. తెనాలి, ఆదోని, చీరాల కాల్బులపై న్యాయ వివారణ చేయాలని తీర్మానిస్తూ ఈ కార్యవర్గం పై కేసుల దర్యాప్తులో సాక్ష్యం ఇవ్వటానికి, ఆ మూడు ప్రాంతాలనుంచి సాక్ష్యులు సేకరించడానికి శ్రీ భీమిరెడ్డి సుబ్బారెడ్డి (పార్టీ రాష్ట్ర కార్యదర్శి)ని, శ్రీ వనుపులేటి కృష్ణమూర్తిని, శ్రీ హిందుమల్ షాను నియమించింది.

సమావేశానికి యూత్ సంస్థా కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ ఎ. వి. కృష్ణారావు, శ్రీ వజ్జి రంగయ్య,శ్రీపాండురంగనాయకులు మొదలగు వారు హాజరైనారు.

ఈ సమావేశం ఆకాశవాణి ఆందోళనపై పక్షపాతంగా ప్రసారం చేస్తున్నందులు నిరసిస్తూ మరొక తీర్మానం చేశారు.

—:o:—

బందరులో భారీ వర్షం: వరి పంటకు తీవ్రమైన నష్టం

బందరు, డిశంబరు 7 : బందరులోనూ దాని పరిసర ప్రాంతాలలోనూ మొన్న రోజల్లా పెనుగాలులతో భారీవర్షం పడింది.

ఈ వర్షాలవల్ల కోతలు జరుగుతున్న వరిపంటకు గట్టిదెబ్బ తగిలింది.

రాజమండ్రి, డిసెంబరు 8 : ఉపరంక పంచాయితీ సమితి ఉప సర్పంచ్ శ్రీ దండు సూర్యనారాయణరాజు, పంచాయితీ సభ్యులు ప్రధాన మంత్రి ప్రకటించిన పంచసూత్ర పథకమునకు విరసనగా, రాజీనామాలు సమర్పించారు.

తామర • తీట • గజ్జి
ఇంకా ఇతర చర్మవ్యాధులను
అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్
తో శీఘ్రంగా పోగొట్టుకొనండి
ఇది వేగంగా పనిచేస్తుంది...చర్మంలోనికి గాఢంగా దొచ్చుకుపోయి క్రిములను నిర్మూలిస్తుంది. నిర్మూలం చేస్తూనే శమనం ఇస్తుంది. దురదను, మంటను తొలగిస్తుంది. దీనిని వాడటం మొదలుపెట్టండి. దీని ప్రభావాన్ని మీరే మెచ్చుకుంటారు!
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు 4.
FDI ADO-1804 72

కే. కృష్ణమూర్తి & కంపెనీ,
బ్రాహ్మణ వీధి, విజయవాడ-1.
హిమానీ ప్రైవేట్ లిమిటెడ్,
కలకత్తా-2.



గంటల పంచాంగం

శ్రీవిరోధివినాం మార్గశిర శుద్ధ తదియ 1972 డిసెంబరు 9 శనివారం శుద్ధ తదియ వ. 8–55, ఉత్తరాషాఢ తె. 5–13, వర్జ్యం వ. 11–42 ల 1–27 కు డిసెంబరు 10 ఆదివారం శుద్ధ చవితి వ. 10–37, శ్రవణం పూర్తి., వర్జ్యం వ. 9–32 ల 11–15 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఇది లెలుపని యెవరించిన
పరపర యుత్సీయమగు తన మనంబువకగు దా
పొరులను నవి సేయకునికి
వరాయణము పరమ ధర్మపథముల ఇల్లిన్
(మహాభారతము

విరోధివినం. మార్గశిర శుద్ధ తదియ
శనివారం

ఆహారధాన్యాల దిగుమతులు

భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లన్నిటిలోనూ ఆహారం సమస్యే ప్రధానమయినది, అంటే అతిశయోక్తి కానేరదు. ఈ ఏడు, వయ ఏడు ఆహారధాన్యాల ఉత్పత్తి, నిలువలని గురించి అందరూ ఆలోచిస్తున్నారు. ప్రభుత్వ వర్గాలు, నిపుణులు తమ అంచనాలని, అభిప్రాయాలని వెలువరిస్తున్నారు. ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ 'జాతీయ వివత్తు' రానున్నదని అన్నారుట. ఆహారశాఖ మంత్రి షిండే మాత్రం పరిస్థితి అంత ప్రమాదకరంగా లేదని అంటున్నారుట; 'రబి' పంట బాగా ఉంటుందని ఆయన ఆశ.

ప్రస్తుతపు అంచనాలనిబట్టి ఈ సారి 'ఖరీఫ్' పంట 555.7 లక్షల టన్నులు ఉండవచ్చుట; రబి పంట 470 ల. ట. ఉండవచ్చుట. అంటే, మొత్తంగా 1025.7 ల. ట. ల పంటని ఎదురుచూడవచ్చు. (అధికారవర్గాలవారి అంచనాలు మార్చిలో 1120 ల. ట. నుంచి, క్రమంగా 1100 ల. ట. కీ 1078 ల. ట. కీ, 1060 ల. ట. కీ, తగ్గి చివరికి 1046 ల. ట. వద్ద నిలిచింది. ప్రస్తుతం, ఆహారధాన్యాల ఉత్పత్తి ఏమయినా 1000 ల. ట. లకి మాత్రం తగ్గదని అంటున్నారు.)

ప్రణాళికలక్ష్యం 1180 ల. ట; అంటేఅనుకున్నదానికన్నాకనీసం150 లక్షల టన్నులు తక్కువ పండవచ్చునన మాట. పోయిన సంవత్సరంతో పోలిస్తే కొరత 32 ల. ట. ఉంటుం దనవచ్చు.

నేటి పరిస్థితులలో దిగుమతుల అవసరం అని నిపుణులుభావిస్తున్నారు ఈ దిగుమతుల మొత్తం ఆహారధాన్యాల నిలవలమీదా, విడుదలల మీదా, రబి పంటమీదా ఆధారపడి ఉంటుంది.

ఈ ఏడు ప్రభుత్వం నిలవలు సుమారు 80. ల. ట. తో ప్రారంభం అయ్యాయి. మొదటి పది నెలలలో సుమారు 68. ల. ట. సేకరించారు. ఖరీఫ్ పంటద్వారా మరొక పదిలక్షల టన్నులు వస్తే, మొత్తం సేకరణ ఇంచుమించు 150 ల. ట. ఉండగలదు.

ఈసంవత్సరం విడుదలలు పోయిన ఏటికన్నా అధికంగా ఉన్నాయి. మొత్తం 120 లక్షల టన్నుల ధాన్యం విడుదల అవుతుందని అంచనాలు వేస్తున్నారు నిపుణులు.

దీనినిబట్టి 1973 ప్రారంభంలోను మార్చి 30. ల. ట. ధాన్యం నిలవ ఉండవచ్చు. ఖరీఫ్‌పంట బాగా ఉంటే ధాన్యసేకరణ సుమారు 100 లక్షటన్నులు ఉంటుంది. విడుదలలు పోయిన ఏడాది అంకెలనిబట్టి అంచనా వేస్తే ఇంచుమించు 130 ల. ట. ఉంటాయి.

ఈ అంకె లన్నిటినీ సర్దితే వయ సంవత్సరంలో ఈ సమయానికి నిలవలని విడుదలలు ఖాళీ చెయ్యగలవు. (ఈ సందర్భంలో గమనించవలసినది—భారతదేశంలో ఆహార ధాన్య సేకరణ ఎన్నడూ 89 ల. ట. మించలేదన్న సంగతి.) ఇంతలో రబి పంట బాగా ఉంటుంది కనుక 1973 మధ్యకాలందాకా దిగుమతులు చెయ్య నవసరం లేదని ప్రభుత్వంవారు అనుకోవచ్చు. ఇప్పటి లాగే తాత్కాలికమయిన సర్దుబాట్లు చేస్తూ 20, 30 ల. ట. దిగుమతి చెయ్యవచ్చు. ఇది పెద్ద మొత్తంకాదు. 1971 లో చేసుకున్న మొత్తంకన్నా కొంచెమే అధికం. శ్రీ చవాన్ పేర్కొన్న 'విపత్తు' ఇదిమాత్రం కాదు అని కొందరు నిపుణులు అంటున్నారు. అయితే ఆహారశాఖ మంత్రి శ్రీ షిండే అంటున్నట్లు త్వరలో భారతదేశం ఆహారధాన్యాల ఎగుమతిని సాధించటం కష్టమే.

ఆకాశవాణి

10–12–1972 ఆదివారం

హైదరాబాదు–ఏ

416.4 మీటర్లు.

ఉ: 6—30 వందేమాతరం 7—30 అమర వాణి, 7—45 చిత్రసీమ 8—20 స్తుతి మాల 8—30 షేక్ హుస్సేన్: సాహెబ్: క్లారినెట్ 10—00 ప్రసార సమాప్తి.

మ: 2—10 బాలనిధి 3—05 అఖిల భారత నాటకం (విజయవాడ నుండి రిలే) 4—05 ప్రసార సమాప్తి.

సా: 5—30 ఆర్. బాలకృష్ణ 7—15 ఇబ్బాన్, వాకిలి, జంతు శాస్త్రంలో పరిశోధన, సి. ఎ. రావులో పరిచయం 7—45 చిత్రసీమ 8—10 ఈ మధ్యపు పాట, 8—30 సుబ్రహ్మణ్య పురాణం 8—45 లలిత సంగీతం టి. సూర్యకుమారి 9—15 సంగీత సాహిత్య సౌరభం, 9—45 రాగం, తానం, పల్లవి, (విజయవాడ నుండి రిలే) 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు బి

217.4 మీటర్లు

ఉ: 6—00 వందేమాతరం 7—30 చిత్రసీమ 8—10 ఫిల్మ్‌గానే 8—20 భక్తి 9—00 ఫుట్లీ 10—02 లక్ష్మీ శంకర్, 11—00 ప్రసారసమాప్తి.

మ: 2—00 ఫిల్మ్‌గానే 3—02 ప్రసారసమాప్తి.

సా: 5—45 చిత్రసీమ 6—10 ఇంద్ర గానము 7—05 జానపదగేయాలు 7—30 ఫిల్మ్‌గానే. 8—05 స్వరం 8—35 సుగం సంగీతం, 9—30 లక్ష్మీశంకర్ 10—00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు.

ఉ: 5—55 వందేమాతరం 8—20 బొమ్మరిల్లు 9—04 ప్రసారసమాప్తి.

మ: 11—45 చిత్రతరంగిణి 2—00 ఆం. . . 2—10 అమాంతి సర్కార్ వి. పాండురంగరావు: వయోలిన్ క్రిష్ణవీణ సితారాలు, మృదంగం, 3—05 అఖిలభారత నాటకం, మనిషి, 4—05 ప్రసార సమాప్తి.

సా: 5—30 హైదరాబాద్‌వలెం—20 సుఖ దుఃఖాలు బుర్రకథ 7—45 యువ భారతి, 8—45 రాగం, తానం, పల్లవి: అయ్యగారి సోమేశ్వరరావు: వీణ 10—30 ప్రసార సమాప్తి.

మదరాసు–ఏ

416.7. మీటర్లు.

ఉ: 5—55 వందేమాతరం, 7—35 సంగీత పాఠం 7—45 శిర్కాళి గోవిందరాజన్: గాత్రం బి. రామయ్య, వయోలిన్ ఎస్. ఎస్. శివ ప్రకాశం, మృదంగం ఎం. ఎస్. కంస్యామి, కంజీర, ఆర్. వి. పక్కిరిస్వామి, మోర్సింగ్ 9—04 పళని ఆముదం 9—30 హిందూ వైద్యలింగం: గాత్రం 10—00 విరామసంగీతం 10—04 కె. పి. సుబ్రహ్మణ్యం, గాత్రం. 10—45 ప్రసార సమాప్తి.

మ: 12—50 మెల్లిస్పై, వి.ఆర్. గజలక్ష్మి 1—10 పిమాలై 1—55 వాతాపరణ సూచన, 2—10 సిరువర్ సొర్రై సమర్పణ వాహిని లక్ష్మి 3—04 సంక్షిప్త బుద్ధ చిత్రం. 4—04 పిరుంబికేట్టుపై 5—04 శంకరీ నటరాజన్ గాత్రం 9—15 దేవి గాయత్రి, వీణ, కుట్రాలం నిత్యనాథ అయ్యర్: మృదంగం, 10—30 హిందూస్థానీ సంగీతం, బిహాయక్ వోకలర్ మోహనాయ్, 11—04 ప్రసార సమాప్తి.

మదరాసు–బి

211.3 మీటర్లు

ఉ. 6—05 వందేమాతరం మంగళ ధ్వని. 7—45 సంగీత మంజరి 8—20 లలిత పిరుపు, పిలుపు పాట, శారదా సైనికుడు, సిరిజుల్ నాటకం—2వ భాగం రచన: పి. రామప్రసాద్, వారిలో ఉత్తరాలకు జవాబులు పాటలు, చిక్కు ప్రశ్న, పాదమా.

మ: 11—04 కళారంగం, 11—32 హిందూస్థాని, 1—30 రాధా బంగారు నాటక రూపక: ఆంధ్ర 2—30 ప్రసార సమాప్తి,

సా: 6—50 ఏవరి 11—00 ప్రసార సమాప్తి.

ఒంగోలు చికిత్సాలయములు: సౌకర్యాలు

ఒంగోలులో దాదాపు 20 చికిత్సాలయాలు వున్నవి. వీటిలో ప్రభుత్వవారి జిల్లా చికిత్సాలయం, పురపాలక సంఘమువారి ఆయుర్వేద వైద్య శాలలు కూడా వున్నవి. యిదివరలో పురపాలక సంఘమువారు ఘోషా ఆస్పత్రి అను పేరులో స్త్రీలకు ప్రత్యేకముగా ఒక ఆస్పత్రి నడుపుచూ వుండేవారు. యిది స్త్రీలకు ఎంతో ఉపయోగకరముగా వుండేది. దీనిని కొద్ది కాలము క్రితం మూసివేయటము జరిగింది. ఒంగోలులో 55 వేల ప్రజానీకము వున్నా సక్రమమైన చికిత్సాలయము పురపాలక సంఘమువారు కలిగి వుండకపోవడము శోచనీయమైన విషయము.

ఇక ప్రభుత్వ చికిత్సాలయములో ముఖ్యముగా వాసయోగ్యమైన భవనములు లేవు. ఎన్ని వసతులు వున్నప్పటికిని, భవనములు లేని కారణముగా అన్నియు నిరుపయోగమైనవి. యీ చికిత్సాలయము జిల్లా స్థాయికి పెంచిన తర్వాత ఒక్క కుటుంబ నియంత్రణ విభాగము అన్ని హంగులతో (ప్రత్యేకమైన ఆపరేషను విభాగము, 20 పడకలుగల యోగ్యమైన భవనం, ప్రత్యేక కుటుంబ నియంత్రణ నిపుణులు) ఏర్పరచటం జరిగింది.

ఇదివరకు యీ చికిత్సాలయములో 30 పడకలు, దానికి తగినట్లుగా యిద్దరు వైద్యులు, తగిన భవనం వుండేది. కాని,దానిని జిల్లా కేంద్ర చికిత్సాలయముగా పెంచిన తర్వాత, ఒకటి, రెండు లేకులపాకలు తప్ప, భవనములు నిర్మించకుండా దానిలో 8 మంది వైద్య నిపుణులను, 30 నుండి 70 వరకు పడకలను పెంచటం జరిగినది. దీనివలన వేడి ప్రాంతమైన ఒంగోలు వాతావరణములో, ప్రత్యేకించి సంవత్సరమునకు 9 నెలలు ఎండలు ఎక్కువగా వుండే కారణంగా, రోగులకు ఏర్పాటుచేసిన ఆదనపు పడకలు రేకుల పంచలలోను, భవనము యొక్క పంచలలోను వేసిన కారణముగా గత్యంతరము లేని పీద ప్రజానీకము తప్పని సరిగా ఎండలకు తట్టుకొనలేక అనేక రకములైన బాధలకు గురికావలసివస్తున్నది. దానికి తోడుగా నీటి వసతికూడా సక్రమముగా లేకపోవటం శోచనీయమైన విషయము.

ఈ చికిత్సాలయములలో "కంటి, సుఖ, శస్త్ర, ప్రసూతి, చంటిపిల్లల, తమ కుటుంబ నియంత్రణ" వంటి ప్రత్యేక నిపుణులున్నారు. ఎన్స్—రేలయన్స్ క్లబ్‌వారిచే ఏర్పరచబడిన బ్లడ్ బ్యాంకు కూడా కలదు. ఇక యీ చికిత్సాలయమునకు ,చెవి, ముక్కు, గొంతుక, మత్తు నిపుణులు, ఒక ఆర్. యం. ఒ. ఒక క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసరు అవసరము. యిదికాక ముఖ్యముగా యోగ్యమైన భవనములు, నీటివసతి పాయము అత్యవసరమైనవి యున్నది.

అమెరికన్ వైద్యశాల

ప్రైవేటు చికిత్సాలయములలో అమెరికన్ వారి సి. యం. వైద్యశాల, శ్రీ బి. వి. యల్. నారాయణ, శ్రీ యస్. సుందరరాజారావు, శ్రీమతి బి. రాజమ్మ, ఎల్. ప్రసాద్ శ్రీ జక్కయ్య, శ్రీ జి. రాఘవాచారి, శ్రీ సి. రామకృష్ణ గారలు ముఖ్యులు. కంటివైద్యములో శ్రీ యమ్. వి. యల్. నరసింహారావు, శ్రీ చలమయ్య గారలు ముఖ్యులు. చెవి వైద్యములో శ్రీ చిల్లర భవానీ శంకరరావు ముఖ్యులు.

అమెరికన్ వైద్యశాల 222 పడకలలో అన్ని వసతులు కలిగిన భవనములతో వున్నది. దీనికి యిదివరలో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతములనుండి రోగులు వచ్చి చికిత్సను పొందేవారు. కాని, దీనిలో ప్రస్తుతం 100 పడకలకు సరిపోవు రోగులు మాత్రమే వున్నారు.

శ్రీ బి. వి. యల్. నారాయణ: వీరు వైద్యనిపుణులేగాక, రెండు పర్యాయములు యం. యల్. ఏ.గా గెలుపొందటంప్రజలలో వారియొక్క పలుకుబడిని చాటగలదు. వీరివద్ద ఇద్దరు, ముగ్గురు వైద్యులు ఎప్పుడూ పనిచేయటం, ఆధునిక పరికరములతో దాదాపు 70 పడకలు కలిగిన చికిత్సాలయం కావటంవలన కిక్కిరిసి రోగులతోవుండటం వీరి వైద్యానుభవమునకు తార్కాణమై వున్నది.

శ్రీ యస్. సుందరరాజారావు: వీరు శస్త్ర చికిత్సలో నిపుణులు. వీరు నెల్లూరు నుండి ప్రభుత్వమునా ప్రభుత్వ చికిత్సాలయములో అసిస్టెంటు సివిల్ సర్జన్‌గా చాలాకాలం పనిచేసిన తర్వాత ఒంగోలులోనే స్థిరపడి స్వంతముగా చికిత్సాలయమును ఏర్పాటుచేసుకొని, ధనమే ప్రధానమని అనుకోకుండా అన్ని రకముల ప్రజానీకమునకు అందుబాటులో వుండటము, ఎంతటి కష్టతరమైన వ్యాధులు అయిననూ తేలికగా నివారించడం, రోగులను ప్రత్యేకమైన శ్రద్ధతో చూడటం, వారికి తగిన సౌకర్యములు కల్పించడం వీరి ప్రత్యేకత. యీ చికిత్సాలయములో దాదాపు 50 పడకలున్నవి.

శ్రీమతి రాజమ్మ: వీరు చంటిపిల్లల నిపుణురాలు. వీరు ప్రతివారిని తన కన్నబిడ్డల వలె చూడటం, రాత్రి పగలు అనక చూపికగా చికిత్స చేయటం వీరిలోని సుగుణం. ప్రతివారికి వీరిని చూచినంతనే అనిర్వచనీయమైన ఆప్యాయతకలగటం ఒక విశేషము.

అలాగే శ్రీ ఎల్. ప్రసాద్, శ్రీ జక్కయ్య, శ్రీ రాఘవాచారి, శ్రీ రామకృష్ణగారలు కూడా అనేకమైన వెనుకబడిన జాతులకు ప్రత్యేకమైన శ్రద్ధతో చూచిన కారణంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించినారు.

కంటి వైద్యులు

ఒంగోలులో యిద్దరు కంటివైద్యులైన శ్రీ యం. వి. యల్. నరసింహారావు, శ్రీ చలమయ్యగారలు ముఖ్యులు. శ్రీ నరసింహారావు ఒంగోలులోనే కాకుండా, చీమకుర్తి, కందుకూరులలో తన శాఖలను నడుపుచున్నారు. వీరి చికిత్సాలయములో దాదాపు 60 పడకలు గలవు. అన్ని రకముల ఆధునిక పరికరములు వున్నవి. వీరివద్దకు ఒక్క ఆంధ్రప్రదేశ్‌వారే కాక, అనేక యితర రాష్ట్రములనుండి కంటిరోగులు రావటం వీరి ప్రత్యేకతను తెలుపుచున్నది.

చెవి వ్యాధులకు శ్రీ చిల్లర భవానీ శంకరరావు పేరుగాంచినవారు. వీరు స్వంతముగా మందులను తయారుచేసి అనేక రకములైన చెవి వ్యాధులకు, పుట్టుకనుండి వున్న చెవి వ్యాధులకు చికిత్స చేయటం వలన వీరివద్దకు పలు ప్రాంతములనుండి రోగులు రావటం కన్పించుచున్నది. వీరు పూర్తిగా ఆయుర్వేదవైద్యము మీద ఆధారపడి వైద్యము చేయుచున్న వైద్యులు. వీరు న్యాయవాదులు కూడా.

ఇవి కాక ఒంగోలులో లయన్సు క్లబ్‌వారు నిర్వహించే వైద్యశాలకూడా ఉంది.

—భీమ జు రామచంద్రరావు

భక్తరంజని

పాపభారం

ఒక ధనవంతుని భవనానికి పక్కనే ఒక పేదవాని గుడిశ ఉంది.' తన భవనానికి పక్కనే గుడిశ ఉండడం తనకు అవమానం' అని ధనవంతుడు ఒకప్పుడు తనలో అనుకున్నాడు వెంటనే ధనవంతుడు, తన సేవకులను పంపించి, ఆ గుడిశను తీసివేయించాడు

ఆ ఊళ్ళోవాళ్ళందరూ ధనవంతుడు చేసిన దౌర్జన్యాన్ని దూషారు కాని వాళ్ళందరూ అతనికి భయపడడంవలన యేమీ అనలేకపోయారు.

ఆ ఊరికి కొంతదూరంలో ఉన్న ఆశ్రమంలో ఒక ముని ఉన్నాడు పేదవాడు ఆ మునివద్దకు వెళ్ళి మొరపెట్టుకొన్నాడు.

పేదవానికి ధైర్యం చెప్పి, ముని ధనవంతుని వద్దకు వచ్చాడు.

ఎప్పుడు యెక్కడకూ వెళ్ళని ముని ధనవంతుని వద్దకు రాగానే, అతను యెంతో సంతోషించి, మునిని చాలా గౌరవం చేశాడు.

'స్వామీ! తమరు యేంకావాలి?' అని మునిని అడిగాడు ధనవంతుడు.

'నాయనా? ఆశ్రమంలో నేను ఒక అరుగు కడదామను కొంటున్నాను. దానికి కొంత మట్టి కావాలి!' అన్నాడు ముని.

'దీనికే మీరు యింతదూరం రావాలా? మీకు యెంతమట్టి కావలిస్తే, అంత తీసుకొని వెళ్ళండి!' అన్నాడు ధనవంతుడు.

ఇదివరకు పేదవాని డిశ ఉండే స్థలానికి ముని అప్పుడు ధనవంతుని తీసుకొని వచ్చాడు

ధనవంతుడు చూస్తుండగానే ముని ఒక గంపనిండా అక్కడఉన్న మట్టిపోశాడు.

'నాయనా! యీ గంపయెత్తి నా తలమీదపెట్టు!' అని ధనవంతుని అడిగాడు ముని.

ధనవంతుడు ఆ మట్టిగంప యెత్తడానికి ప్రయత్నంచేశాడు కాని అది చాలా బరువుగా ఉండడంవలన యెత్తలేకపోయాడు.

'స్వామీ! యీగంప చాలా బరువుగా ఉంది. నేను యెత్తలేను' అన్నాడు ధనవంతుడు.

'నాయనా! యీ కొంచెంమట్టినే మవ్వు యెత్తలేకపోతే, యీస్థలాన్నంతటినీ దౌర్జన్యంగా ఆ కమించుకొన్న పాపాని యెలాగ భరించగలవు? అని అడిగాడు ముని.

ఆ ప్రశ్నతో ధనవంతుడు తన తప్పు తెల్సుకొని, ముని కాళ్ళమీద పడ్డాడు. తరువాత అతను పేదవానికి ఆ స్థలం తిరిగి యిచ్చివేయడమే కాకుండా అక్కడ ఒక మంచియిల్లు కూడా కట్టించి యిచ్చాడు.

—ఎం. హోష్

పాఠకులలేఖలు

తాడేపల్లిగూడెం పోస్టాఫీసు

అయ్యా, తాడేపల్లిగూడెంలో మోడల్ రైతుమిల్లు వద్ద కొత్త పోస్టాఫీసు భవనం నిర్మించబోతున్నారు. దీనివిషయములు కొన్ని సూచనలు —

కొత్త పోస్టాఫీసు ఊరిమధ్య, ప్రకాశం మార్కెట్టుకి ఎదురుగా నిర్మించాలి.

టెలిఫోను భవనం కోసం ఈ మార్కెట్టు వద్ద స్థల నిర్ణయం జరిగిందని వినికిడి. ఇది ఊరికి కొంతదూరంగా ఉన్నా పరవాలేదు. దానిని ఇప్పుడు పోస్టాఫీసు పెడదామనుకున్నచోట ఏర్పరచవచ్చు.

(తాడేపల్లిగూడెం) వి.ఏ. నరసింహామూర్తి

అభివృద్ధి రేదు

అయ్యా, "తణుకు" తాలూకాకు ముఖ్య కేంద్రం. పారిశ్రామికముగా అభివృద్ధి చెందిన పెద్ద గ్రామం. 35 వేల జనాభా, స్వాతంత్ర్యము రాక పూర్వం ఎట్టి పరిస్థితులలో ఉందో, యిపుడు అదే స్థితిలో ఉంది. టపుసు పోలీసు స్టేషనుకు చాలినంత పోలీసులులేరు. మద్రాస్—కలకత్తా రోడ్‌లో తణుకు ఉన్నా, బస్ డిపో లేదు. మాకు మిగిలేది—తగిలేది లారీ దుమ్ము, రాస్తా రద్దీయే.

(తణుకు) కోదూరి రామరాయపర్మ.

పన్నులు చెల్లించవద్దు

అయ్యా, ఢిల్లీకి పోయిన మన ఆంధ్ర మంత్రులు సంప్రదించారో లేదా తుగ్లక్ సినిమాలోని మంత్రులలాగా దబాయించబడ్డారో వారికే తెలియాలి. కాని వారి రంగు మార్పు, ఆంధ్రులకు చేస్తున్న ప్రత్యక్ష ద్రోహం ఎదటవారి నిస్సహాయతకు ఏదో ప్రబలకారణం వుండిఉండాలి. లేకపోతే మళ్ళీ వోట్లకోసం ఆంధ్ర ప్రజలనే అర్థించవలసిన వీరు ఆంధ్రులకు ద్రోహం చేయుట ఏమిటి?

తెలంగాణవారికి ప్రధానమంత్రికి లొంగిపోవటానికి కారణమేమిటి? వారానికి నాలుగు లోజులు ఢిల్లీలోనుండి అమె చుట్టూ తిరిగే మన ముల్కీ ముఖ్యమంత్రిగారి లేక 1969 లో ఎంతో ప్రభుత్వ ఆస్తిని నష్టంచేసి ప్రధానమంత్రిటి మెప్పు సంపాదించారా?

ఏదేమైనా ఆంధ్రప్రాంతంవారు ఇక పూర్తి భాగతీయులుగారు. తెలంగాణా వారిచే పరిపాలింపబడే బానిసవర్గంవారు.

ఈ బానిసత్వంనుండి విడుదల అవ్వాలంటే హాస్పిటల్‌లను, కళ్ళాళ్ళను, కాలేజీలను మూయించి రైళ్ళను, బస్సులను తగలబెట్టి పోలీసుల కాల్పులకు గురయి బాధపడవలసిన అవసరంలేదు. చాల సూక్ష్మంగా కేంద్ర ప్రభుత్వాన్ని తిరిగి తెలివికి రప్పించవచ్చు. కేవలం రెండు వేలు అన్ని రకాల పన్నులు చెల్లించకుండా వుంటే చాలు. ప్రత్యేక రాష్ట్రంలన్నా ఇవ్వండి లేదా ముల్కీ రూలును పూర్తిగా రద్దన్నా చేయండి అంతవరకు మేము పన్నులు చెల్లించం అని చెప్దాం.

(మాచవరం) యం. రామకృష్ణ.

గొంతెమ్మ కోరికలు

అయ్యా, సుప్రీమ్ కోర్టు తెలంగాణ ఉద్యోగాల విషయములో ముల్కీ నిబంధనలు యథతథంగా అమలు జరుపుటకు తీర్పునిచ్చి దాదాపు రెండుమాసములుఅయినది. దానికి కేంద్రమునకులేని అధికారము గడువు అను (1977—1980) తోకను పెంచినది. కాని ఈ ముల్కీని ఎప్పటినుండి, ఏవిధంగా అమలు చేయవలసినది వివరములు తెల్పనందున చిరుద్యోగులుగావున్న తెలంగాణావారు ఆందోళన, అసంతృప్తి చెందుచున్నారు. 'కొంతమంది ఉద్యోగాలలో ప్రవేశించి అధికార దర్పముతోనూ, పలుకుబడితో ముల్కీ సర్టిఫికెట్‌లను సంపాదించుకొనినారు. అట్టివి మోసంవి దొంగ సర్టిఫికెట్‌గా పరిగణించవలెను.

కేవలం ఆంధ్రులు ఉద్యోగముల కొరకు విద్యార్థులను, నాయకులను, మంత్రులను రెచ్చగొట్టి ప్రజలకు, ప్రభుత్వమునకు నష్టపరచుటజరుగుచున్నది. ఇది ప్రజాస్వామ్యమునకు విరుద్ధము. ఇది ఉద్యోగాన్వేషణ పద్ధతికాదు.

(తమిళనాడు) మద్రాసు స్టేటులో తమిళులలో 200 సంవత్సరములు కలసివుండి కట్టుబట్టలతో ప్రాణములు దక్కితే చాలుననుకొనికర్నూలు' వచ్చినందుకు సంతోషపడినారు. కానీ, తెలంగాణాలో 16 సంవత్సరములు సుఖంగా వున్నందుకు సంతోషించక ముందు వుట్టే వారికి కూడా ఉద్యోగములు అవకాశములు ఇవ్వలేదని దుఃఖపడుచు గొంతెమ్మ కోరికలు కోరటము సమంజసము కాదు. మించిన కోరికలు దొరకవు.

అందరివలెనే లభించినది అనుభవిస్తూ నమైక్యతతో వుంటే మంచిది. ఈ విషయమును ప్రభుత్వదృష్టికి తెచ్చి పెంచిన తోకను తుంచి వివరముగా ముల్కీ అమలు చేయించుటకు తోడ్పడగలరు.

(మధిర) ఎమ్. రామచంద్రరావు.

గమనిక

శ్రీ మద్రామాయణ సుందర కాండను తాత్పర్య వ్యాఖ్యాన సహితంగా ధారావాహికంగా ప్రచురించడానికి నిశ్చయించాము. హనుమంతుడు లంకకు లంఘించిన పర్వదినమైన మార్గశిర శుద్ధ త్రయోదశి (18–12–72 సోమవారం) నుంచి నుండి ఈ శీర్షిక వెలువడగలదు.

వ్యాఖ్యాత: శ్రీ యామిజాల పద్మనాభస్వామిగారు. —సం

లేఖలలో అంశాలు

* ఎమ్. రామకృష్ణ రావు, విజయవాడ.

— పదవీ వ్యామోహములో ఎటినిగి ఉన్న ఆంధ్రమంత్రుల నాయకత్వాన్ని విడనాడి పరిఅయిన ప్రజానాయకులను ప్రతి పల్లెలోను, ప్రతి పట్టణంలో ఎన్నుకొని ఈ ఉద్యమము తీవ్రతరం చెయ్యకపోతే తెలంగాణాలోని అంధులను అవమానాలకు గురి చెయ్యడమే కాకుండా మన భావిరవ ముల వారికి తీరని అన్యాయము చేసిన వారమవుతాము.

* బి. ఎస్. రవితేజ, హైదరాబాదు.

— మాకు న్యాయం చెయ్యండి అడ్డ అడిగితే మిలటరీ తుపాకులతో కాలువులు జరిపించి నిండుప్రాణాలను బలి గొంటారా?

కావేరు

గేడు 1—ప్రజానాయకులు

పోషకులు —16.

ఈ పోస్టులు తాత్కాలికము. వీలుసుబట్టి పర్మినెంటు చేయబడును.

వయస్సు— 80 సంవత్సరములోపు.

అర్హతలు:

1. పట్టబద్రులై యుండరాదు. ఆంధ్ర ప్రాంత నివాసి అయియుండవలయును. కాని తమ నివాసమును హైదరాబాదు, సికింద్రాబాదులలో కలిగి, తమ ఆస్తిపాస్తులు—పిల్లల చదువులు అచ్చటనే కొనసాగుచుండవలయును.

2. పూర్వానుభవము.—వీరు కనీసము 4 కు తక్కువ కాకుండ, పార్టీలను మార్చియుండవలయును. స్వంత అభిప్రాయములు వీరికి ఎట్టి పరిస్థితులలో యుండరాదు.

3. జీతము:—జీతములు— అలనెన్సులు—టెలిఫోను సౌకర్యము, గృహవసతి—నౌకర్లు — ఇంపాలాకారు.





మొ. అవ్వబడును. ప్రత్యేక సదుపాయములు పరిశీలింపబడును.

4. పని వివరములు:— మీ ప్రాణములు బలిపెట్టినను, కిమ్మనక ఊరుకొను ధైర్యముండవలయును. మాటలు మార్చుట అను కళలో పరిపూర్ణత కలిగియున్న, ప్రత్యేక అర్హత కలిగిన వారిగా పరిగణింపబడుదురు.

5. ప్రత్యేక నైపుణ్యము:— వాగ్దానముల నిచ్చుటలో దానకర్ణులై యుండవలయును. పదవీ కాంక్ష తప్పక కలిగియుండవలయును.

ఇంటర్వ్యూ స్థలములు:— ది. 5-1-72 వ తేది తరువాత ఆంధ్ర ప్రాంతములో ఆంధ్ర



సేన విద్యార్థి నాయకులను ఎచ్చుటైనను కలయవచ్చును.

గమనిక:—1. ది. 2-12-72 వ తేది లోపు పదవులకు రాజీనామా యిచ్చినవారు యీ పదవికి అనర్హులు.

2. వీరి ఎన్నికలో మాదే తుది నిర్ణయము.

షరా సిఫార్సులు, రికమండేషనులు చెల్లవు. (అవి నిత్యేకము)

3. దరఖాస్తులు దొరకవు.

(విజయవాడ) —పల్లారి వెంకటేశ్వరరావు.

మాఊరిసమస్య

సమస్యల కారణం

అండమానులాంటి రెడ్డిగూడేనికి ఏ వయిపునా రోడ్డు సౌకర్యం లేదు. ఏ పనికయినా బయటికి వెళ్ళాలంటే చాలా కష్టం. మాకు రహదారి ఒకటి వేయించాలి. అది లేకపోవటమే మా సమస్యలన్నిటికీ కారణమయిన సమస్య.

రాధాకృష్ణ,
రెడ్డిగూడెం పాస్టు, నూతిపాడు తాలూకా,
వయా విస్సన్నపేట, కృ. జి.

భక్తుల భయం

(10 రూ. బహుమతి పొందిన లేఖ)

మా ఊరి శివాలయం కరెంటు సప్లయి ఆపివేశారు. దీపాలులేక చీకటిలో ప్రదక్షిణలు చెయ్యటానికి భక్తులు భయపడుతున్నారు.

వెల్లంకి చంద్రపాల్, తెనాలితాలూకా,
కూచిపూడిగ్రామం, గుం. జి

కరెంటు స్తంభం

మా ఊరి కరెంటు స్తంభాలలో ఒకదానిగుండా విద్యుత్తు ప్రసారమయి ప్రమాదాలు జరిగాయి. ఈ స్తంభాన్ని చూసి అందరూ భయపడుతున్నారు.

వద్దనాథుని వెంకటేశ్వర్లు, కంద కూరు,
స్టేట్‌బాంక్ బజారు, ప్రకాశంజిల్లా.

బోరుపంపులా?

మా ఊరిలో కొందరు బోరుగుని భూమికింద ఉండే వాటర్‌మెయిన్‌కి కలిపారు. ఇది అక్రమం

మన్న శ్రీనివాస్, జగన్నాయకపూర్,
మన్న పెద్దబ్రహ్మం
కుమారుడు, కాకినాడ,
నలమాటివారివీధి, తూ. గో. జి.

జాలం అంటే ఏమీ లేదే అన్నీ. మనం స్టేషన్ తగలెడితా మనకో అప్పుడు పోలీసోళ్ళు లాఠీలతో కొడ్తే దొన్నే జులుం అంటారు.

దినఫలం

9–12–1972 శనివారం

శకం సం. 1894 మార్గశిర మాసం 17

నూతన వ్యవహారాలకు

డిశంబరు 9 శనివారం — ఉదయం గం 8—55 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

10 ఆదివారం — ఉదయం గం10.37 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు

డిశంబరు 9 శనివారం — ఉదయం గం 8—55 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం సామాన్యం (రాక్షస యోగం మంచిదికాదు)

10 ఆదివారం — ఉదయం గం 10.37 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది (గదాయోగం మంచిది కాదు).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

మేషం: వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుగగలరు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం:— ఇదివరకు మీకు అందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేయగలరు. కృత్తికా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం:— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు. ఆర్ద్రా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం:— ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. కుటుంబ వ్యవహారాలు సం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సమర్పించు

సోవియట్ రష్యాకు చెందిన మొల్డావియన్ జానపద, సంగీత నృత్య ప్రదర్శనములు.

"ఫ్లూయేరాష్"

(భారత ప్రభుత్వ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం క్రింద యేర్పాటు చేయబడింది.)

1972 డిసెంబరు 10 వ తేది, ఆదివారం.
1972 డిసెంబరు 11 వ తేది, సోమవారం.
1972 డిసెంబరు 12 వ తేది, మంగళవారం.

ప్రతి రోజు సా. 6–30 గంటలకు

హైదరాబాద్–రవీంద్ర భారతిలో

ఈ కార్యక్రమములు జరుగుతాయి.

రేట్లు: రు. 10/–, రు. 5/–, రు. 3/–.

అడ్వాన్సు బుకింగ్ రవీంద్ర భారతి వద్ద 8, 9 తేదీలలో ఉ. 11 గం. నుండి రాత్రి 8 గం. వరకు.

డైరెక్టర్,
సమాచార, పౌరసంబంధ యాంత్రిక శాఖ, హైదరాబాదు.

స్వగ్రామాలకు వెళ్లిపోకపోతే మృతదేహాలే వెడతాయి

ఎల్లందు కాలరీస్ ఆంధ్ర ఉద్యోగులకు బెదరింపు: రామకృష్ణరావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 8: ఖమ్మం జిల్లా ఎల్లెందు కాలరీస్‌లో పనిచేసే ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగులకు వారు గనుక అక్కడి నుంచి డిశంబరు 5 లోగా వెళ్ళిపోకపోతే వారి మృత దేహాలను స్వగ్రామములకు పంపటం జరుగగలదని బెదరింపడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. రామకృష్ణారావు కార్యదర్శి శ్రీ వై. ఎస్. ఎస్. మూర్తి నిన్నొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

హిందీలోను, తెలుగులోను కూడా యీ బెదరింపు లేఖలు వున్నవనీ, ఒక అధికారిపై దవుర్జన్యం జరిగి ఆయన అక్కడ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వున్నారనీ కూడా ఆ ప్రకటనలో తెలిపారు.

ఈ ఉద్యోగులను ఎల్లప్పుడూ, స్థానిక పోలీసులు రక్షిస్తూ వుంటారనుకోటం కేవలం భ్రమ మాత్రమే అవుతుందనీ 1969 నాటి భయానక కాండకు ప్రారంభం జరిగిందేమో అనే భావం కలుగు తున్నదనీ, దుండగులు బారి నుంచి అల్పసంఖ్యాకులకు రక్షణ ఇచ్చే సమర్థత లేని ప్రభుత్వం, అధికారంలో వుంటే అర్హత లేదనీ, సమైక్యత రెండు ప్రాంతాలకు న్యాయం గురించి మాట్లాడే అధికారం అంతరంటే లేదనీ వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

గుంటూరులో 5 వ తేదీన 144వ సెక్షన్ అధిగమించి అరెస్టు అయిన శ్రీ బి. తోడారమయ్య (న్యాయవాది), శ్రీ జి. గోపాలకృష్ణమూర్తి (న్యాయవాది) శ్రీ బి. సింహాచలం శ్రీ గుత్తా శివరామకృష్ణయ్య ప్రభృతులు.

తెలంగాణా మిగులు నిధులు

ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి ప్రభృతుల చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 8: తెలంగాణా మిగులు నిధుల గురించి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికా కార్యదర్శి మున్నగు వారు నిన్న సమావేశమై సమాలోచనలు చేశారు.

భార్గవ సంఘం చేసిన సిఫారసులపై రాష్ట్ర మంత్రివర్గము ఈ జనవరి 26వ తేదీన కొన్ని నిర్ణయాలు చేసింది. అవి ఎంతవరకు అమలు చేశారో పరిశీలించారు. ఆ నిర్ణయాలు కొన్ని పునఃపరిశీలన చేయవలసిందని ఒక ప్రతిపాదన చేయబడిందని దాన్ని పరిశీలిస్తామని అన్నారని చెబుతున్నారు. సమావేశం మళ్ళీ డిశంబరు 12వ నాయిదా పడింది.

పంచసూత్ర పథకంకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల హర్షం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 8: వరంగల్లు జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు హిమాయత్‌నగర్‌లోని పంచాయితీరాజ్య శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవ చారి ఇంటివద్ద సమావేశమైనారు. ముల్కీ నిబంధనలపై ప్రధాని పంచసూత్ర పథకాన్ని బలపరచారు.

వరంగల్ జిల్లా శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు, ప్రదేశ్ కాంగ్రెసుజిల్లా కాంగ్రెసు సభ్యులు, మార్కెటింగ్ సహకార సంస్థల అధ్యక్షులు, మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు పంచాయితీరాజ్య మండలి అధ్యక్షుడు మంత్రి శ్రీ హయగ్రీవ చారి సమావేశానికి హాజరయారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల ముల్కీ నిబంధనలపై వచ్చిన సమస్య పరిష్కారానికి ప్రధాని పంచసూత్ర పథకం పట్ల పూర్తి విశ్వాసం బుచ్చురూ శ్రీ ఎలారారావు ప్రతిపాదించిన తీరానాన్ని ఏకగ్రీవం ఆమోదించారు. విద్రోహ చర్యలకు దిగవద్దని ఉభయ ప్రాంతాల యువకులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

సమగ్రమైన పోరాటం ప్రాతిపదికను పూర్తిగా వివరించవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించారు. కాకతీయ విశ్వవిద్యాలయం నెలకొల్పాలని, నాగార్జునా ప్రాజెక్టును అమలు పరచాలనికూడా కోరారు. పంచసూత్ర పథకాన్ని గ్రామీణ ప్రజలకు వివరించడానికి జిల్లా స్థాయిలో విస్తృత సమావేశాలు జరుపదలచారు.

ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతిష్టంభన

అమలాపురం సభలో శ్రీ శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

అమలాపురం, డిసెంబరు 8: ప్రత్యేకఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు సాధించేందుకు ప్రభుత్వ యంత్రాంగంలో ప్రతిష్టంభన తీసుకురావాలని రాష్ట్ర అసెంబ్లీలోని సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంటు నాయకుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఇటీవల ఇక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభ, కోనసీమ విద్యార్థుల కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ఏర్పాటు అయింది. సభకు ఎస్. కె. బి. ఆర్. కాలేజీ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. విజయ రామారావు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, కేవలం నామినేట్ చేయబడిన ముల్కీ ముఖ్యమంత్రి మాత్రమే అనీ, ప్రధాని పంచసూత్ర పథకాన్ని కాంగ్రెస్ శాసన సభ్యులు వ్యతిరేకించ దలచుకుంటే వారిని పార్టీనుంచి వైదొలగమని కోరే హక్కు యీ ముఖ్యమంత్రికి లేదనీ, శ్రీ శ్రీనివాసులు రెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, పేర్కొన్నారు. 1956 లో విశాలాంధ్ర ఏర్పడిన మీదట, జంట నగరాల ఆదాయంలో విపరీతమైన పెరుగుదల కానవచ్చిందనీ యీ ఆదాయం అప్పట్లో రు. 4 కోట్లనుంచి రు. 34 కోట్లుకు పెరిగిందనీ, ఆయన వివరించారు.

ఆంధ్రప్రాంతం వారికి సీట్లు ఇవ్వకుండా తెలంగాణా వారికిని కేటాయించి, తెలంగాణా అభ్యర్థులనుంచి తగినన్ని దరఖాస్తులు లేక పోవడంతో, జంటనగరాలలోని ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీట్లను ఖాళీగా వుంచుతున్నారని ఆయన విమర్శించారు. ఆంధ్రకు చెందిన పోస్టుగ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు లేక ఖాళీగావుండగా, అర్హతగల ముల్కీ అభ్యర్థులు లేకపోవటాన, తెలంగాణా ప్రాంతంలోని కళాశాలల్లో అనేక లెక్చరర్ పుద్యోగాలు భర్తీ చేయకుండా వుండిపోయినవని ఆయన విమర్శించారు. జంటనగరాలలో మొత్తం ఆదాయం అంతా (రు. 34 కోట్లు) తెలంగాణా బడ్జెటుకు జమకట్టి, జంటనగరాలలో జరిగే వ్యయం 2 : 1 నిష్పత్తిలో ఆంధ్ర ప్రాంతం భరించేట్టు చేస్తున్నారు. ఈ సంవత్సరం తెలంగాణాలో 12 వందల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కల్పించబడగా, ఆంధ్ర ప్రాంతంలో ఒక్క గ్రామానికి కూడా విద్యుదీకరణ జరుగలేదు.

ఇది ప్రజా పుద్యమం కాబట్టి తుపాకులు ఫుపయోగించటం ద్వారాగాని, మరే విధమైన బలప్రయోగంద్వారాగాని అణచివేయబడటం అసాధ్యం అని ఆయన దృఢ విశ్వాసం ప్రకటించారు. ఇక్కడ శాసన సభ్యులను సంప్రదించకుండా, అనవసరంగా ఢిల్లీ పరుగెత్తి, సమస్యను ముఖ్యమంత్రి మరింత జటిలం చేశారని శాసన మండలి సభ్యుడు శ్రీ ఎమ్. వి. ఎస్. సుబ్బరాజు విమర్శించారు.

ప్రజాస్వామ్యంలో తుది తీర్పు ప్రజలదే నాని, కోర్టులదికాదు, అని శ్రీ సి. వి. కె. రావు, ఎం. ఎల్. ఏ, పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనల అమలువల్ల ఆత్యధిక సంఖ్యాకులైన ప్రజలు నష్టపడతారు కాబట్టి ప్రస్తుత శాసన సభను రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు అయినా జరపాలి లేకపోతే, జన వాక్యసేకరణఅయినా జరపాలనీ ఆయన అన్నారు.

మంగళగిరి సమితి అధ్యక్షులు శ్రీ గంగాధరరెడ్డి, శ్రీ పల్లా వెంకటరావు, ఎం. ఎల్. ఏ., యువజన నాయకుడు, కోనసీమలో ఆంధ్రసేవ కన్వీనరు అయిన శ్రీ వి. డి. రావ సత్యనారాయణ, శ్రీ చంచలరావు, శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు, శ్రీ ఎస్. సీతారామరాజు తదితరులు మాట్లాడారు. (స్వ.వి.)

శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం

భద్రాచలంలో వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి మహోత్సవాలు (1972-73)

ఆహ్వానము

పరీధావి మార్గశిర శుద్ధ పాడ్యమి ది 6-12-72 నుండి 16 12-72 వరకు వైభవోపేతంగా జరుపబడు "దశావతార అలంకారోత్సవము"ల యందును,

ది 15–12–72 రాత్రి గం. 6–00 లకు పవిత్ర గోదావరి జల మధ్యమందు "తెప్పోత్సవము" నందును,

ది 16–12–72 – తెల్లవారక ముందే గం. 5–00 లకు నూతనంగా నిర్మింపబడిన ఉత్తర ద్వారము చెంత "వైకుంఠ ద్వార దర్శన" మహోత్సవమునను,

పురాణ దంపతులు శ్రీ సీతారాముల దివ్యమూర్తుల నేత్రపర్వముగా సందర్శింప గోరుచున్నాము.

ఇట్లు,
ధర్మకర్తల బోర్డు
మరియు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

భద్రాచలం
3-12-72

ఐఓబి వారి విద్యావిషయిక డిపాజిట్ స్కీములో నేడే చేరండి

పాఠశాల మొదటి రోజు. మీ అభయహస్తం అతనికి చాలా అవసరం.

మీరనుకొనేలోగానే అతనికి మరొక రక్ష అవసరమవుతుంది — అది భౌతిక చదువుకోసం ఆర్థిక రక్ష. దీనిని సిద్ధంచేయడంకోసం ఐఓబిలో విద్యావిషయిక డిపాజిట్ అకౌంటును ప్రారంభించండి.

ఐఓబి విద్యావిషయిక డిపాజిట్ స్కీము వివరాలను మీకు దగ్గరలోగల ఐఓబి ఏజంటు ద్వారా నేడే తెలుసుకోండి.

మీ సొమ్మును తెలివిగా వినియోగింపజేయడం ఐఓబి లక్ష్యం.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
151, మౌంట్ రోడ్
మద్రాసు-2.

108/7116

కూరగాయలను నాశనం చేసే చీడపురుగులను అరికట్టి ఎక్కువ లాభం పొందండి



లెబేసిడ్ 1000
అన్ని విధాలా పుపయోగపడే యీ కీటకనాశని, సారాన్ని పీల్చే, కొరికి తినే, నమిలే చీడపురుగులను చంపుతుంది.

డిప్టెరెక్స్ యస్‌పి
అతి దారుణమైన లద్దె పురుగులను కూడా ఇది వెంటనే చంపును.

ఫోలితియాన్ 1000
కూరగాయలపై వచ్చే అన్ని రకాల చీడ పురుగులను అరికట్టును.

తక్కువ విష ప్రమాణం గల లెబేసిడ్, ఫోలితియాన్, డిప్టెరెక్స్‌లను, ప్రతీ ప్యాక్‌లో వున్న కరపత్రాన్ని చదివి, అందులో చెప్పిన ప్రకారం వాడండి.

లెబేసిడ్, ఫోలితియాన్, డిప్టెరెక్స్‌లను స్ప్రేయర్‌తోనూ, మిస్టు బ్లోయర్‌తో కూడా చల్లవచ్చును.

మీరు నమ్మి వాడదగ
నాణ్యతగల బేయర్
క్రిమిసంహారక మందులు

4/172 (752)



ఆ నాలుగూ—క్రాంప్టన్ పంపు, మోటారు, స్టార్టరు, స్విచ్‌ఫ్యూజ్. అది క్రాంప్టన్ ఎ.జి. పంపు కావచ్చు లేక మోనోబ్లాక్ పంపు కావచ్చును. సాంకేతిక దృష్టిలో సర్వోత్తమమైనది క్రాంప్టన్ మోటర్. ఈ మోటర్‌ను, సురక్షితంగా ఉంచటానికి, 'సింగిల్ ఫేజింగ్ ప్రివెంటర్'గల క్రాంప్టన్ 'డైరక్ట్ ఆన్ లైన్ స్టార్టరు', యింకా 'క్రాంప్టన్ స్టార్ డెల్టా స్టార్టరు', ఇవ్వన్నీ విద్యుత్ ప్రవాహపు ఫారుదలలో హెచ్చు తగ్గుల వలన, ఖరీదైన మీ పంపు మోటరు సెట్టు ఏ మాత్రం పాడు కాకుండా రక్షణ కల్పిస్తాయి. వీటితో బాటే క్రాంప్టన్ స్విచ్‌ఫ్యూజ్ కూడా లభించును.

ఇవి క్రాంప్టన్ గ్రీవ్స్ వారికి 75 సంవత్సరాల అనుభవానికి, అనమానమైన పనితనానికి సమానాలు.

ఈ నాలుగూ కనక చేనులో ఉంటే

క్రాంప్టన్ గ్రీవ్స్

గాదెలు సమృద్ధిగా నిండుతాయి

ప్రజాదరణ గల పోటీ

ఎంటీ ఫీజు లేదు — మీరు కూడా తప్పక ఒక బహుమతి పొందగలరు.

మొదటి బహుమతి: ఒక స్కూటర్ లేక ఒక టెలివిజన్ సెట్.

2 వ బహుమతి: ఒక టేప్ రికార్డర్.

3 వ బహుమతి (200) టోహా మీన్స్ 3 బ్యాండ్ ఆల్ వెథర్ ట్రాన్సిస్టర్స్, ఖరీదు రు. 270.

4 వ బహుమతి: (10) 'విక్టార్' ఆల్ వెథర్ ట్రాన్సిస్టర్, ఖరీదు రు. 220

మీరు చేయవలసినది

పైన చూపబడిన గళ్ళలో 15 (పదిహేను) నుండి 30 (ముప్పది) వరకు గల అంకెలను అడ్డంగా నిలువుగా లేక ఎదురెదురు మూలలు ఎట్లు కూడినా మొత్తం 90 (తొంభై) వచ్చునట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రమే ఉపయోగించవలెను.

ఎంట్రీఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక ప్రజాదరణ గల పోటీ మాత్రమే.

ఎంట్రీలుపోస్టు చేయుటకు ఆఖరుతేదీ 23–12–72 ఫలితములుతేదీ 25-12-72

సహాయముకొరకు 74 మొత్తముగల సమానా.

13	24	25	12
19	18	15	22
16	21	20	17
26	11	14	23

పోటీ నిబంధనలు: (1) ఎంట్రీలను కలుపుటకు సాదా కాగితమును ఉపయోగించండి. (2) నకలుల దిద్దులు గలవి అంగీకరింపబడవు. (3) ప్రమోటరు నిర్ణయము ఖాయమైనది, చట్టబద్ధమైనది. ఈ పోటీ విషయంలో ఇది యొక ముఖ్యమైన షరతు (4) ఎంట్రీలయొక్క సర్టిఫికేట్ అఫీషియల్ సీల్డ్ సాల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. బహుమతి లాభముగా లుప్తమగును. (5) మొదటి బహుమతి (1)మా అఫీషియల్ సీల్డ్ సాల్యూషన్‌తో సర్టిఫికేట్లు సరిగా పరుచబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి పైన అడ్డముగానున్న మూడు వరుసలతో సమానంగా నున్నవాటికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి మా అఫీషియల్ రిజల్టు యే వరుసలో గాని, యే అంకె గాని సమానముగా నున్నవానికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతిని ఈ క్రింద సంతృప్తికరముగా గుర్తించబడిన ఎంట్రెస్ట్రలకు యివ్వబడును. (9) గెలుపొందిన వారు, నగదు బహుమతులను పొందుటకు పోస్టేజి, స్టాండింగ్ లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 3 మరియు 4 వ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. మరియు మా నిబంధనలకు లోబడియుండవలెను. (11) బహుమతి నగదుగా ఇవ్వబడదు. (12) ఫలితములు సంపులకు 45 పైన సదస్యులు సంపవలెను. (13) మా అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలోమాత్రమే వ్రాయండి. (14) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే సంపవలెను. (15) కటింగ్సు లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగములకు ఉంచుకోండి.

Secretary — Contest Department:
Parley International (P-1)
Ganga Ram Vatika, Tilak Nagar, New Delhi-18.

ఆంధ్ర బి. కాం. డిగ్రీ 2వ సంవత్సరం (ఎం. ఆర్.) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 8:—గత సెప్టెంబర్‌లో జరిగిన బి. కాం. డిగ్రీ రెండవ సంవత్సరం (ఎం. ఆర్) పరీక్షలో ఈ దిగువ నెంబర్ల విద్యార్థులు కృతార్థులయ్యారు.

ప్రంబనేట్ అభ్యర్థులు సహా అందరు అభ్యర్థులమార్కులను వారుపరీక్షకు కూర్చున్న కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు డిసెంబర్ 15వ తేదీ తర్వాత పంపుతారు. అభ్యర్థులు తమ మార్కుల జాబితాలను ప్రిన్సిపాల్స్ నుంచి పొందవచ్చును.

పార్ట్ 1

ప్రథమ శ్రేణి

ఎవరూలేరు.

ద్వితీయ శ్రేణి

6443 7985.

తృతీయ శ్రేణి

119 40 261 64 76 94 308 11 15 503 14

1246 454 501 03 42 688 913.

5005 16 18 22 53 54 56 63 97 98 114 39 74 220 82 418 22 46 81 537 44 58 99 631 743 44 55 58 66 67 69 70 73 మంచి 77 79 80 81 84 93 94 97 98 805 08 30 39 47 48 54 67 73 902 04 05 13 21 23 24 52 55 56 60 63 64 69 77 79 92.

6056 59 74 80 121 29 35 41 45 69 91 202 04 17 83 94 342 52 98 411 12 19 21 22 30 45 49 55 507 42 608 15 17 57 75 713 38 93 94 95 841 44 45 49 50 53 57 60 64 69 72 94 95 904 08 09 18 25 35 37 38 68 83 97.

7116 17 27 32 57 76 78 96 208 10 27 42 43 83 302 06 12 15 34 44 53 60 65 76 83 410 11 16 19 20 22 23 43 61 68 72 75 82 83 85 93 96 98 517 66 93 96 614 16 38 71 92 714 845 48 49 68 83 96 901 45 65 70 72 94

8002 11 31 207 14 51 87 323 26 82 83 94 405 07 62 519 59 84 630 96 702 26 43 56 872 80 949 51 59

9021 26 27 48 57 68 91 95 101 26 72 73 79 87 96 206 12 24 26 47 52 67 77 87 348 52 429 34 35 39 54 62 82 500 05 17 18 23 36 52 53 613 20 28 50 58 74 702 48 58 86 853 66 87 97 904 37 56 67 69 71 75 90

10031 32 64 74 80 84 131 50 81 82 97 201 314 15 17 40 58 68 414 98 515 45 59 64 77 82 604 11 40 57 59 79 87 90 92

పార్ట్ I (i) ఇంగ్లీషు

20 25 96 101 03 05 17 26 27 29 37 41 204 06 07 54 55 57 మంచి 60 62 65 66 72 80 82 85 86 98 99 302 03 13 14 412 98 99 511 13 18 24 27 45 47 50 51 99 682 93 98 817 34 41 44 59 72 97 99 972 76 96.

1080 83 98 102 03 60 64 218 19 21 26 27 44 49 85 86 87 316 19 21 73 89 91 424 33 46 56 60 66 505 09 20 30 31 34 49 54 635 47 75 79 80 87 90 712 20 22 29 31 58 83 93 802 50 51 78 80 83 84 91 95 97 900 05 11 61 74.

2012 13 40 135 43 44 48 49 62 69 93 96 354 55 57 70.

5015 33 42 46 58 59 64 67 69 70 72 75 76 91 92 104 06 09 18 26 27 28 34 40 51 58 65 67 70 80 81 84 89 90 94 97 98 203 05 19 24 35 44 66 324 36 60 87 92 96 419 42 53 54 57 72 76 85 86 88 90 91 92 94 502 28 33 35 48 56 59 60 63 65 69 74 75 78 81 82 92 95 98 602 06 13 18 25 26 27 29 30 35 36 38 41 43 45 47 51 52 55 62 65 67 68 69 71 74 715 23 37 39 49 68 78 83 87 95 96 803 11 45 55 89 92 95 98 99 906 16 22 27 33 53 65 67 73 82 93.

6019 20 22 23 25 27 29 60 70 81 98 103 05 14 15 28 30 34 38 42 49 50 51 57 60 62 67 68 77 88 96 209 18 40 45 47 58 318 25 30 32 33 35 36 44 45 49 60 61 69 74 77 83 89 95 401 20 25 27 28 33 40 70 89 90 529 33 40 61 71 83 94 633 63 70 82 84 85 86 90 93 701 12 14 21 32 47 48 89 90 98 807 09 12 19 21 22 31 55 59 68 71 81 98 99 901 07 16 29 31 36 43 48 50 53 54 56 71 73 84.

7004 25 40 43 45 49 59 60 70 72 83 84 105 14 22 29 34 54 89 95 200 11 36 38 44 52 61 303 11 14 48 49 50 55 57 59 68 74 79 81 404 05 32 41 45 56 66 89 503 07 56 60 65 68 86 87 617 19 24 34 54 69 79 80 702 09 26 29 82 98 801 09 16 918 19 40 57 67 73 76 81 86 88.

8000 01 04 09 13 29 44 45 70 71 84 87 88 93 96 100 02 09 15 26 27 31 37 38 46 58 90 205 08 21 23 26 34 38 50 54 69 70 82 88 93 303 08 13 18 22 30 52 59 63 76 413 14 20 24 30 57 68 69 71 77 89 98 511 24 33 76 602 69 74 722 27 31 32 44 50 60 63 68 84 94 97 98 803 06 10 14 48 54 59 68 77 84 903 09 15 19 30 35 38 42 50 56 58 65 72 82 90 96.

9002 09 12 17 23 24 36 39 43 53 61 76 78 94 98 112 15 24 40 46 52 66 80 213 15 32 36 38 53 301 05 07 15 17 19 23 24 25 26 30 31 34 35 38 43 54 55 64 78 402 13 19 40 43 46 49 69 501 11 13 14 22 38 44 47 61 67 73 75 80 81 85 86 89 621 25 26 29 33 90 723 49 60 72 75 802 09 11 23 29 34 56 72 81 88 901 02 05 14 29 39 44 48 49 60 66 73 74 80 94 99.

10017 23 24 40 41 42 48 61 67 69 95 116 18 21 29 32 34 38 51 52 61 66 83 202 14 15 19 20 22 23 29 31 33 46 61 66 72 88 95 99 307 10 12 18 22 23 28 30 46 48 50 52 54 66 67 69 70 72 78 83 84 96 97 409 10 19 22 23 25 27 30 32 37 55 56 85 87 95 502 03 27 57 78 84 628 31 55 56 66 76 82 94

పార్ట్ I (ii) హిందీలో ఉత్తీర్ణులు

1 2 7 23 24 27 34 36 97 98 106 09 14 31 35 42 205 08 13 19 79 81 84 88 93 96 97 306 07 16 407 10 13 63 96 505 08 10 12 26 29 36 44 759 61 62 75 86 816 18 85 902 62 65 70 82.

1000 71 77 88 153 63 203 40 53 89 387 423 62 93 94 500 08 16 25 26 28 40 43 50 51 52 673 76 78 89 99 700 01 87 94 854 55 58 901.

2003 21 138 42 61 67 83 91 201 04 14 16 337 38 47 58 66 75

5004 06 08 09 10 23 27 29 30 31 32 40 41 44 66 71 82 95 101 02 12 13 37 52 59 66 83 99 200 01 02 04 15 22 25 39 52 56 63 64 84 88 92 93 94 97 99 300 02 05 10 12 13 18 22 28 33 44 49 57 68 70 72 73 89 91 93 94 95 402 09 10 15 21 28 31 36 38 44 48 60 66 67 69 71 82 501 03 06 08 10 14 16 18 20 24 25 27 29 31 38 42 43 45 46 61 66 67 72 76 79 96 600 01 11 12 16 17 19 22 33 34 37 63 81 82 90 91 96 705 14 42 47 48 52 53 54 62 63 65 72 86 89 90 91 92 99 801 02 09 12 14 15 17 18 19 20 22 24 25 28 29 31 32 33 34 36 37 40 42 44 46 49 53 56 65 66 72 77 82 83 84 85 87 91 97 910 15 20 25 28 30 39 40 41 42 46 47 48 49 51 57 59 62 66 73 85 89

6009 14 15 18 31 32 37 40 43 44 45 46 48 50 51 54 55 57 58 61 64 65 66 67 82 90 96 97 99 101 07 08 12 17 20 22 44 46 47 54 63 70 72 74 80 81 84 86 89 92 93 95 99 201 07 08 10 11 13 14 16 19 24 28 29 31 34 38 41 44 46 49 50 51 52 59 65 66 70 72 74 77 78 80 81 82 84 88 89 304 05 15 16 22 23 27 31 37 38 48 51 59 62 63 65 71 79 80 81 84 88 91 403 04 05 08 09 14 23 38 44 56 58 61 63 67 71 77 78 79 82 83 88 93 95 99 502 04 08 14 20 24 31 36 38 43 44 51 52 55 76 84 86 89 90 603 12 13 39 68 78 92 98 702 03 09 10 34 36 37 50 52 55 58 60 62 68 72 79 83 87 97 800 03 05 06 10 13 16 20 23 29 30 33 34 36 37 38 46 51 61 66 67 70 77 82 83 92 96 902 06 11 12 13 17 21 22 24 28 32 41 44 47 55 57 59 64 65 69 70 72 74 76 77 78 80 81 82 86 87 88 89 90 91 94.

7009 12 17 24 26 35 42 47 61 62 65 69 75 76 77 78 82 86 89 91 93 106 08 15 23 38 41 45 58 59 62 67 70 73 74 77 80 81 82 86 92 97 99 205 06 21 33 34 39 46 69 72 73 75 79 84 86 88 94 95 97 305 09 10 13 30 37 39 41 42 47 52 61 78 89 92 97 98 99 400 07 12 14 15 27 30 33 35 36 37 39 50 52 55 57 59 62 63 65 67 76 78 94 504 08 09 14 15 25 26 27 28 30 32 35 37 41 44 49 55 57 59 63 72 73 82 83 85 95 97 600 01 03 04 10 13 21 26 27 28 31 36 43 44 51 53 55 56 58 59 60 61 63 64 67 72 73 74 82 83 85 87 89 95 96 97 705 07 12 13 17 18 19 20 21 23 24 27 34 36 39 40 41 44 46 49 58 71 73 75 76 81 83 87 89 92 804 20 21 23 24 27 28 32 33 36 37 39 40 41 44 46 52 63 64 67 70 72 74 75 77 84 91 97 900 02 04 10 28 32 34 35 36 38 39 42 43 48 49 50 53 54 56 60 63 66 68 69 71 79 83 89 90 91 93.

8010 12 15 19 22 23 27 35 36 37 39 42 43 46 47 50 53 57 60 61 62 73 87 101 04 06 10 16 17 33 40 44 51 72 74 75 81 83 86 89 92 94 200 10 13 17 22 29 32 39 41 42 44 47 65 74 76 80 89 91 92 305 10 14 19 20 28 32 33 34 35 36 39 41 42 43 44 47 48 49 53 54 55 57 62 68 69 72 75 78 79 81 86 87 89 90 97 401 06 08 09 11 15 17 18 19 22 25 26 27 29 33 37 39 42 44 46 47 48 50 51 53 55 58 63 73 74 75 85 86 90 92 93 94 95 500 03 05 06 09 13 15 22 25 27 28 35 37 41 42 44 45 46 48 53 55 56 58 61 67 70 74 79 82 83 85 86 90 92 98 603 06 07 08 11 12 15 16 17 18 24 26 27 35 40 50 51 58 67 75 76 78 91 92 93 705 13 18 19 20 29 36 42 55 62 64 66 67 69 72 73 80 88 805 07 30 37 42 49 51 53 56 57 58 61 64 66 67 69 70 73 81 85 92 96 98 901 07 12 13 25 29 41 46 52 55 61 63 68 70 74 75 77 78 79 83 95.

